KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక
## కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణ
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | ఏలూరు
మంగళవారం 26 మే 2026 పేజీ 16



## పంచాయతీ వనంతో గ్రామాలకు
# హరిత హారం


- వుడ్ బ్యాంకు కోసం దేశీయ వృక్ష జాతి మొక్కలతో ప్రతి గ్రామ పంచాయతీ లోనూ ప్రత్యేక వనాలు
- ఆదాయం తెచ్చే మొక్కల పెంపకం ద్వారా పంచాయతీలకు ఆర్థిక వృద్ధి
- పంచాయతీరాజ్ శాఖ, అటవీ శాఖలు ప్రత్యేక ఎంఓయూ కుదుర్చుకుని ముందుకు వెళ్లాలి
- రాజనగరంలోని అటవీ శాఖ ప్రాంతీయ పరిశోధన కేంద్రాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- పంచాయతీలకు ఆర్థిక వృద్ధి
- రాజనగరంలోని అటవీ శాఖ ప్రాంతీయ పరిశోధన కేంద్రాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### మొక్కల పెంపకం భావి తరాలకు నేర్పించాలి

**రాజమహేంద్రవరం బ్యూరో (మనసులో మాట), మే 25:**

'ప్రతి గ్రామ పంచాయతీలోనూ దేశవాళి జాతి మొక్కలతో ప్రత్యేక వనాన్ని తయారు చేయాలి. మొక్కలను పెంచే బాధ్యతను గ్రామస్తులు తీసుకోవాలి. గ్రామీణ ప్రజలను భాగస్వామ్యం చేస్తేనే మొక్కల ఎదుగుదల సాఫీగా సాగుతుంది. పర్యావరణ పరిరక్షణతోపాటు దేశీయ మొక్కలను ఎక్కువగా పెంచితే ప్రకృతి సమతుల్యత సాధ్యమవుతుంది. వెంటనే దీనిపై దృష్టి సారించి పంచాయతీరాజ్ అధికారులు, అటవీ శాఖ అధికారుల సంయుక్తంగా ఎంఓయూ కుదుర్చుకుని వన యజ్ఞం చేపట్టాల'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా సోమవారం

..మిగతా 2లో




2

## ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుతో పారిశ్రామిక
# అభివృద్ధికి నాంది

- ప్లేవరపల్లిలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి వర్చువల్ గా శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రతీ ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మహిళలు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

## గోదావరి పుష్కరాల నిర్వహణతో అందరి అభినందనలూ
# అందుకోవాలి..

- దేశం మొత్తం మాట్లాడుకునేలా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి
- పరిశ్రమల ప్రతినిధులతో ఉప ముఖ్యమంత్రి కీలక భేటీ
- వారి అభిప్రాయాలను తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం పరంగా పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం
- మార్గదర్శకాలు అనుసరించి పరిశ్రమల నిర్వహణ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి
- పరిశ్రమల సీఎస్ఆర్ నిధులను పుష్కరాల పనులకు, పర్యావరణ పరిరక్షణకు అనుసంధానించి వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం

2



# మహిళ వడదెబ్బకు గురి

- పీజీఆర్ఎస్‌లో అర్జీ ఇవ్వడానికి వచ్చి
- తక్షణం స్పందించిన అధికార యంత్రాంగం
- వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా కూడా అర్జీలు స్వీకరణ
- జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి

2

## డిజిటల్ మహానాడు
# ఘనంగా నిర్వహిద్దాం....

- చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్
- టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు రాష్ట్ర వేర్హౌస్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు




**చింతలపూడి( మనసులో మాట ) మార్చ్ 25:**

చింతలపూడి ఎమ్మెల్యే సొంగా. రోషన్ కుమార్, టిడిపి చింతలపూడి నియోజకవర్గ అబ్జర్వర్ రావి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చింతలపూడి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో చింతలపూడి నియోజకవర్గ డిజిటల్ మహానాడు 2026 సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొని డిజిటల్ మహానాడు విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.డిజిటల్ మహానాడును గ్రామ స్థాయి నుంచి విజయవంతంగా నిర్వహించేలాఈ

..మిగతా 2లో

## అర్జీదారులకు న్యాయమైన పరిష్కారం
# చూపాలి



10

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# డిజిటల్ మహానాడు ఘనంగా నిర్వహిద్దాం...

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి నాయకుడు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ సూచించారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రజల్లో విస్తరణ, మరియు మహానాడు కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే అంశాలపై దిశానిర్దేశం చేశారు.

# మహిళ వడదెబ్బకు గురి

**-రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చిన కల్లేపల్లి ప్రియాంక ఎండ తీవ్రత, వడగాల్పుల ప్రభావంతో అస్వస్థతకు గురికాగా అధికారులు తక్షణమే స్పందించారు. ఆమెకు వెంటనే నీరు అందించి ప్రాథమిక చికిత్స చేయడంతో పాటు నర్సింగ్ సిబ్బందిని పిలిపించి రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి మాట్లాడుతూ ప్రియాంకకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆమె ఆరోగ్యం కుదుటపడేలా వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

# అరాచక పాలనతో

## 11 స్థానాలకు పరిమితమైన వైసీపీ

- *ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 25 :**

జగన్ అవినీతి, అరాచక పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయిందని ప్రజలు గ్రహించి వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేశారని, ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ తప్పుడు నైజం మారటం లేదని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 70 మంది లబ్ధిదారులకు రూ.36,46, 237ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు రెండేళ్లలో మొత్తం 972 మంది లబ్ధిదారులకు రూ.6,51,88, 474 లు విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందించామని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవటమే ప్రధాన ఎజెండాగా వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వం పై విషప్రచారం చేస్తున్నారన్నారు.

# పంచాయతీ వనంతో గ్రామాలకు హరిత హారం

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం రాజనగరంలోని ప్రాంతీయ అటవీ అభివృద్ధి కేంద్రాన్ని పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అక్కడ పెంచుతున్న దేశీయ జాతి మొక్కలను, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఎన్ని మొక్కలు ఉన్నాయి..? వాటి ప్రత్యేకతలు ఏమిటి? ఆ మొక్కలను పెంచటం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటన్న విషయాలను అటవీ అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ప్రతి మొక్క వివరాన్ని జాగ్రత్తగా విన్నారు. సుమారు 400 రకాల విభిన్న జాతుల మొక్కలు, రెండు లక్షలకు పైగా ఉన్నాయని తెలుసుకుని ఆశ్చర్యపోయారు. ఈ మొక్కలను సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అప్పటికప్పుడు పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజని ఆదేశించారు. అటవీ అధికారులతో ప్రత్యేక ఎంఓయూ కుదుర్చుకుని విశిష్టమైన ఈ




మొక్కలను ప్రతి పంచాయతీలో నాటేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ పనులు వెంటనే జరిగేలా చూడాలని చెప్పారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "దేశీయ మొక్కలను నాటడం వల్ల పండ్లు, ఫలాలతోపాటు మన నాగరికత పరిఢవిల్లుతుంది. దీనికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. వచ్చే తరాలకు సైతం దేశీ మొక్కల వల్ల ప్రయోజనాన్ని తెలియజేయాలి" అన్నారు.

# ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుతో పారిశ్రామిక అభివృద్ధికి నాంది

**కొత్తపేట (మనసులో మాట )మే 25**

ప్రతీ ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. సోమవారం రావులపాలెం మండలం దేవరపల్లిలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారు, ఆర్డీఓ జి.మమ్మి,జోనల్ మేనేజర్ రమణారెడ్డి ,డి ఎల్ డి ఓ రాజేశ్వరరావు,ఇండస్ట్రియల్ జిఎమ్ అరుణ, ఏపీ ఇండస్ట్రీ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టపర్తి భారతి,యువ నాయకుడు బండారు సంజీవ్ తో కలిసి వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బండారు మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో రావులపాలెం మండలం దేవరపల్లిలో 3 ఎకరాల 30 సెంట్ల స్థలంలో మంచి కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కోనసీమ లాంటి మారుమూల జిల్లాలో, మారుమూల ప్రాంతంలో ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను ఏర్పాటు



చేయడం ద్వారా ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి, పారిశ్రామిక అభివృద్ధికి నాంది పలకడం జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఎన్డీఏ కూటమి నేతృత్వంలో ఎమ్ఎస్ఎమ్ఈ పరిశ్రమల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం కోసం కృషి చేస్తున్నారన్నారు. త్వరితగతిన ఈ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. యువకులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత, మహిళా పారిశ్రామికవేత్తలు సొంతంగా తమ కాళ్ళ మీద తాము నిలబడేలా తయారీ పరిశ్రమలుగాని, సేవా రంగ పరిశ్రమలుగాని, స్టోరేజెస్ గాని, అసెంబ్లింగ్ యూనిట్లు, కొబ్బరి, అరటి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుచేసుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణతో అందరి అభినందనలూ అందుకోవాలి..

**కోస్తాంధ్ర బ్యూరో**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి మాట్లాడుకునేలా గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూచించారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా ఆయన సోమవారం స్థానిక ఆర్ఎంసీ కార్యాలయ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రానున్న ఏడాది కాలంలో గోదావరి పుష్కరాల పనులను అత్యంత సమర్థవంతంగా చేపట్టాలని, ప్రత్యేకించి ఉభయ గోదావరి జిల్లాల అధికారులు, ప్రజా ప్రతినిధులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

**సీఎస్ఆర్ నిధులతో పుష్కరాల అభివృద్ధి పనులు..**

పరిశ్రమల తరపున ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు స్థానిక గ్రామ పంచాయతీలు నిధులు కోరినప్పుడు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద వచ్చే నిధులను ప్రత్యేకంగా పుష్కరాల నిర్వహణకు వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ నిధుల ద్వారా పుష్కరాల ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనం, కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టే విధంగా పరిశ్రమలు సహకరించాలని కోరారు. సీఎస్ఆర్ నిధులను విస్తృతంగా వినియోగిస్తూ ప్రజలను భాగస్వాములుగా మార్చి, చైతన్యపరుస్తూ కాలుష్యాన్ని అరికట్టాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

**పరిశ్రమలకు వెన్నంటి ఉంటాం - ప్రజారోగ్యం ముఖ్యం**

"నేను పరిశ్రమల తాలూకు కష్టనష్టాలు తెలిసినవాడిని. పరిశ్రమల క్షోభ తెలిసినవాడిగా మీకు వెన్నంటి ఉంటాను. పూర్తి సహకారం అందిస్తాను" అని ఉప ముఖ్యమంత్రి పరిశ్రమల ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. అదే సమయంలో ప్రస్తుతం 15 మిల్లీగ్రామ్ ఫర్ యూనిట్ స్థాయిలో కాలుష్యం నమోదవుతోందని తెలిసిందని చెబుతూ.. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పరిశ్రమలు నడపాలని సూచించారు. పరిశ్రమల ప్రతినిధులు కోరిన సమస్యలకు తప్పకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇస్తూనే, పరిశ్రమల యాజమాన్యాలు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ: పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మన్ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఛైర్మన్ పీ కృష్ణయ్య మాట్లాడుతూ ఈ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా శ్రద్ధ చూపించారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు స్థానిక అవసరాలను బట్టి పరిశ్రమల సహకారాన్ని తీసుకుంటామని, దీనిపై జిల్లా కలెక్టర్లతో ప్రత్యేకంగా చర్చిస్తామని వెల్లడించారు.

**నియంత్రణకు కట్టుబడి ఉన్నాం: పరిశ్రమల ప్రతినిధులు**

ఉప ముఖ్యమంత్రి పిలుపునకు పరిశ్రమల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. తాము కచ్చితంగా కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నామని, నిబంధనల మేరకే తమ పారిశ్రామిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన ధృవపత్రాలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అందజేస్తామని తెలిపారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# అయ్యయ్యో.. గబ్బర్ సింగ్ పారిపోయావా?!

**రాజమహేంద్రవరం (మనసులో మాట) మే 25:**

గత ఎన్నికల ముందు కాకినాడ ఎన్నికల సభలో రెల్లి జాతిలో పుట్టడం అంటే అదృష్టమని.. నేను రెల్లి జాతిని దత్తత తీసుకుంటానని చెప్పిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మమ్మల్ని చూసి నేడు పారిపోయారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాజమండ్రి పట్టణ అధ్యక్షుడు తాటిపాక మధు విమర్శించారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోదావరి పుష్కరాల నేపథ్యంలో పరిశీలనకు విచ్చేసిన సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆయనను కలవడానికి ఉదయం 6 గంటల నుండి మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు పెద్ద ఎత్తున ఆందోళనకారుల వద్దకు వచ్చి మేము ఆయనను కలవనిస్తామని, మీరు జెండాలు తీసివేయాలని చెప్పడంతో కొద్ది సేపు అందోళన విరమించడం జరిగింది. మూడు గంటలు అక్కడే నిరీక్షిస్తే.. పవన్ బయటకు రాగానే కార్మికులను చూస్తూ చెయ్యి ఊపుతూ పారిపోయారని, కనీసం వినతి పత్రం స్వీకరించకపోవడంతో మున్సిపల్ కార్మికులు గేటు వద్ద కూర్చుని ఆందోళన చేశారు. సుమారు గంట పాటు గేట్లు వేసి ఆందోళన చేపట్టారు. "గబ్బర్ సింగ్ పారిపోయావా, మా




గోడు వినవా.. మున్సిపల్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. జిందాబాద్ ఏఐటీయూసీ జిందాబాద్".. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నా అనంతరం ఏడీసీ వద్దకు వెళ్లి వినతి పత్రం అందజేశారు. అనంతరం తాటిపాక మధు మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు లక్ష మంది యాత్రికులు వస్తారని కేవలం 1200 మంది కార్మికులతో పుష్కరాలు పని చేయగలమా అని ఆయన ప్రశ్నించారు. పుష్కరాల్లో భాగంగా సిబ్బందిని పెంచాలని ఆయన డిమాండు చేశారు.ఆప్కస్ ను ఎత్తివేసే కుట్ర ఆపాలని, ఆప్కాస్ లో మరణించిన కుటుంబీకులకు ఆప్కాస్ ద్వారా జీతాలు ఇవ్వాలని, ఇరవై ఒక్క వేలు జీతాలు తగ్గిస్తే గోదావరి పుష్కర సందర్భంగా ముందుగానే సమ్మె చేస్తామని మధు హెచ్చరించారు. చాలా సంవత్సరాలగా రిక్షా కార్మికులు కేవలం రూ.9 వేలతో పని చేస్తున్నారని, ఇప్పుడున్న పరిస్థితుల లో ఎవరైనా రూ.9 వేలతో కుటుంబాన్ని ఈడ్చగలమా అని ఆయన ప్రశ్నించారు. రిక్షా కార్మికులను ఆప్కోస్ లో విలీనం చేసి రూ.21 వేలు జీతం ఇవ్వాలని మధు కోరారు. 60 సంవత్సరాలు నిండిన కార్మిక కుటుంబాలలో ఒకరికి వెంటనే ఉద్యోగం కల్పించాలని, కొత్తగా ఉద్యోగాలు వచ్చిన వారికి రూ.21 వేలు ఇవ్వకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని మధు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు ధనాల దుర్గమ్మ, రాష్ట్ర కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి కాకి శారద, జిల్లా ఉపాధ్యక్షురాలు పీ పోలమ్మ, పట్టణ ఆఫీస్ బ్యారర్ దేవి, రమణ, సరస్వతి, జ్యోతి, దుర్గ సుగుణ, అప్పారావు, దుర్గా ప్రసాద్, తేజ, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# రాజపూడిలో డిజిటల్ టిడిపిమహానాడు

## పసుపు జెండా రెపరెపలతో విజయవంతం చేయాలి

- **క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు**

**జగ్గంపేట (మనసులో మాట) మే 25**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక పసుపు పండుగ మహానాడు 2026ను ఈసారి డిజిటల్ రూపంలో మల్లిసాల క్లస్టర్ కేంద్రంగా రాజపూడిలో ఘనంగా నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది.

**అరుదైన అవకాశం, అద్భుతమైన వేదిక**

మే 27, 28 తేదీల్లో రాజపూడిలోని చెల్లా నాగేశ్వర రావు కల్యాణ మండపంలో భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై మహానాడు ప్రత్యక్ష ప్రసారం. ఇంధనం పొదుపు దేశానికి మేలు అనే ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నినాదానికి మద్దతుగా వర్చువల్‌గా జరిగే ఈ మహానాడు చరిత్ర సృష్టించనుంది.

**నాయకుల పిలుపు**

క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు మాట్లాడుతూ, "తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి. మల్లిసాల, వెంగయ్యమ్మపురం, రాజపూడి, కృష్ణాపురం, గోవిందపురం, మన్యంవారిపాలెం, సీతారామపురం, జె.కొత్తూరు గ్రామాల నుంచి పసుపు దండు కదలిరావాలి" అని పిలుపునిచ్చారు.

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అగ్రనేతలు**

సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఈ డిజిటల్ మహానాడును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.





**ఇది కేవలం కార్యక్రమం కాదు ఉద్యమం**

ఇది టెక్నాలజీతో టీడీపీ వేస్తున్న కొత్త అడుగు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా జరిగే ఈ మహానాడును ప్రతి తెలుగుదేశం అభిమాని, కార్యకర్త పండుగలా జరుపుకోవాలని కాకినాడ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖ బుల్లి రాజు కోరారు. రండి, కదలిరండి. రాజపూడి వేదికగా పసుపు సైన్యం సత్తా చాటుదాం. అంటూ క్లస్టర్ పరిధిలోని గ్రామాలనుంచి డిజిటల్ మహానాడుకు తరలిరావాలని రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బి, క్లస్టర్ ఇన్చార్జి కొల్లి రామకృష్ణ, యూనిట్ ఇన్చార్జి కే.శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో మల్లిశాల క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# డిజిటల్ మహానాడు విజయవంతానికి నాయకుల సమయాత్తం

**జగ్గంపేట,(మనసులో మాట) మే 25**

ఇర్రిపాక క్లస్టర్ 8 పరిధిలో జరగనున్న డిజిటల్ మహానాడును విజయవంతం చేసేందుకు నాయకులంతా సమాయత్తమయ్యారు. మహానాడు విజయవంతానికి ప్రతి నాయకుడు కృషి చేయాలని తీర్మానించారు.రావులమ్మ నగర్ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జ్ బస్వా చిన్న బాబు, కోఇంచార్జ్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బస్వా చిన్న బాబు మాట్లాడుతూ టీడీపీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు ఈసారి మహానాడును క్లస్టర్ స్థాయిలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఎన్టీఆర్ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా మారుమోగేలా కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు.టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని వివరించారు.

# స్వచ్ఛ సంకల్పానికి ప్రజలు సహకరించాలి

**పెద్దాపురం (మనసులో మాట) మే 25;**

స్వచ్ఛ సంకల్పానికి ప్రజలు సహకరించాలని తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయ రంగనాగ్ కోరారు. సోమవారం సామర్లకోటలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూరిబాబురాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సంకల్ప కార్యక్రమానికి ప్రజలంతా సహకరిస్తూ తడి చెత్త, పొడి చెత్త పద్ధతిని పాటించాలని సూరిబాబు రోజు కోరారు. రోడ్లపై చెత్త వేస్తే సహించేది లేదని, కఠిన చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు





## ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు సంఘంలో
# నూతన నియామకాలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

తూర్పు కాపు సంఘం బలోపేతానికి మరింత కృషి చేస్తామని ఆల్ ఇండియా తూర్పు కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ నాయుడు అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో తూర్పు కాపు సంఘం బలోపేతానికి జిల్లా కమిటీలను, మండల కమిటీలను ఆయన వేశారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ గా కలిసెట్టి అచ్చంనాయుడు, సహాధ్యక్షుడిగా బద్దు కొండ వెంకటరమణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా వల్లి రెడ్డి సత్యనారాయణ, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షునిగా ఎంఎస్ఆర్ శీను కొనసాగుతారని తెలిపారు. నూతనంగా తూర్పు గోదావరి జిల్లా సహా అధ్యక్షునిగా రెడ్డి అప్పలనాయుడు, రాజమండ్రి రూరల్ మండలం అధ్యక్షునిగా అట్టాడ శ్రీను, రాజమండ్రి రూరల్ మండలం సహా అధ్యక్షునిగా కలగా రమణ, రాజమండ్రి రూరల్ సహాయ కార్యదర్శి అప్పన్న కాసులు, తూర్పు గోదావరి జిల్లా కోశాధికారిగా అంబళ్ల శంకర్, తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొగిరి నాగరాజు, ఉపాధ్యక్షులుగా పిన్నింటి నారాయణరావు గొర్రెల చిన్నారావు, బెవర కోటేశ్వరరావు, సాటిలైట్ సిటీ అధ్యక్షునిగా యర్రా ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా రుంకాని రవి, నియమితులయ్యారు. పదవులు తీసుకున్న వారంతా సంఘ పటిష్టతకు కృషి చేయాలని కోరారు.

---

## నేడు జగ్గంపేటలో
# దళిత క్రైస్తవ ఐక్య వేదిక

- **జయప్రదం చేయాలని దళిత సంఘాలు పిలుపు**

**జగ్గంపేట (మనసులో మాట) మే 25**

ఈ నెల 26న జగ్గంపేటలో జరిగే దళిత క్రైస్తవ ఐక్య వేదిక ను జయప్రదం చేయాలని క్రిస్టియన్ నాయకుడు కుండ జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశిష్ట నాయకులు పాల్గొంటున్నారని, మంద కృష్ణ మాదిగ , మాజీ ఎంపీ హర్ష కుమార్ , మాజీ ఐపీఎస్ సునీల్ కుమార్ , సుందర్ కుమార్, తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జుత్తుక నాగేశ్వరరావు , వల్లూరి సత్యానందం. శ్రీమంతుల భాస్కరరావు. కిషోర్ . క్రిస్టఫర్ .పండు. తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.



# నిజాయితీగా 'గోదావరి' కాలుష్య నివారణకు చర్యలు చేపడదాం

- **'కాలుష్య రహిత గోదావరి పుష్కరాలు' నిర్వహణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **గోదావరిలో కలిసే కాలుష్య జలాలపై సమగ్ర ఆడిట్ చేపట్టాలి**
- **సమస్య ఎక్కడుందో తెలుసుకుంటే ఆచరణ సులభం అవుతుంది**
- **ఆంధ్ర పేపర్ మిల్స్ వ్యర్థ జలాల నిర్వహణకు వేగంగా ప్రత్యామ్నాయం అవసరం**
- **శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థ జలాల నిర్వహణ జరగాలి**



**కోస్తాంధ్ర బ్యూరో చీఫ్రా జమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**


'గోదావరి నదిలోకి కలిసే కాలుష్య కారక వ్యర్థాలు, జలాలు, వాటి నిర్వహణపై పూర్తి స్థాయి ఆడిట్ చేపట్టి నివేదిక ఇవ్వండి..ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు ఏమిటి..? భవిష్యత్తులో చేయబోయే పనుల మీద స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేయండి' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉన్నత అధికారులు, తూర్పు గోదావరి జిల్లా అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను 'కాలుష్య రహిత గోదావరి' థీమ్ తో సాకారం చేసి నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం 6 గంటలకు పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరం పుష్కరాల ఘాట్ నుంచి కోటిలింగాలు ఘాట్ వరకు పడవలో ప్రయాణించి గోదావరి జలాల కాలుష్య కారక ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. పుష్కరాల్లో చేయాల్సిన పనుల తీరు, త్వరలో చేపట్టబోయే పనుల ప్రణాళికను స్వయంగా పరిశీలించారు. గోదావరి గట్ల సుందరికీరణ పనులు ఎంత వరకు వచ్చాయనేది, పుష్కరాల నేపథ్యంలో గట్లను ఎలా తీర్చిదిద్దబోతున్నది అధికారులు వివరించారు. ఈ సందర్భంగా చింతాలమ్మ ఘాట్ వద్ద నల్లా ఛానల్ ద్వారా రాజమహేంద్రవరం మురుగునీరు గోదావరిలోకి కలిసే ప్రాంతాన్ని పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. నది తీరంలో జరుగుతున్న కాలుష్యం తీరును స్వయంగా చూశారు. నీటిని ఎలా శుద్ధి చేస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న సిబ్బందితో మాట్లాడి వ్యర్థాలను వేరుచేసే విధానాన్ని చూశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశాలిస్తూ "గోదావరి లోకి రోజు వారీ సుమారుగా 55 ఎంఎల్.డీ (మిలియన్ లీటర్స్ పర్ డే) మురుగు నీరు వస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ మురుగు నీటిని శుద్ధి చేసే విధానం శాస్త్రీయంగా జరగాలి. మురుగు నీటిని నేరుగా గోదావరిలోకి వదలడం వల్ల జలాలు కలుషితం అవుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై దృష్టి సారించాలన్నారు.

**నిధులను సత్కార్యం కోసం వినియోగించుకుందాం..**

"గోదావరి పుష్కరాలకు ఖర్చు చేసే ప్రతి పైసాను ప్రజలకు ఉపయోగపడే, గోదావరి నది తీరాన్ని కాపాడే మంచి పనులకు ఉపయోగించుకోవాలి. మొదట కాలుష్య కారక అంశాలపై పూర్తి స్థాయి ఆడిట్ జరగాలి.. తర్వాత దానిని ఎలా అధిగమించాలి అనే అంశాల పట్ల దృష్టి సారించవచ్చు. కేవలం లెక్కలతోసరిపెట్టకుండా పూర్తిస్థాయి యాక్షన్ ప్లాన్ తోముందుకు వెళ్దాం. కేంద్ర జల శక్తిద్వారా ఎన్ఆర్సీపీ నిధులు రూ. 416 కోట్లలో రూ. 95 కోట్ల నిధులకు పరిపాలన అనుమతులు వచ్చాయి. ఈ నిధులతో కొత్త ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాలి. పూర్తి స్థాయిలో మురుగు లేకుండా జలాలను గోదావరిలోకి విడిచిపెట్టి బాధ్యతను తీసుకోవాలి" అని ఆదేశించారు.

**పేపర్ మిల్లు కాలుష్యంపై ఆరా..**

ఆంధ్ర పేపర్ మిల్స్ కాలుష్య జలాలు గోదావరి లోకి విడుదలవుతున్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్య నుంచి వివరాలు అడిగారు. ప్రస్తుతం పేపర్ మిల్లు ద్వారా బయటకు వచ్చే వ్యర్థాలను దూరంగా లంకల్లో విడిచి పెడుతున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా ఆ కంపెనీ మరో ప్రాంతంలో శుద్ధి చేసేందుకు ఆలోచిస్తోందని ఆయన తెలియజేశారు. ప్రత్యామ్నాయ పనులు వేగంగా జరిగేలా చూడాలని, అప్పటి వరకు మరో శుద్ధి ప్లాంట్ నిర్మించుకునేలా యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు.







**ఆసాంతం పరిశీలిస్తూ...**

బోటులో ప్రయాణిస్తున్న దగ్గర నుంచి మున్సిపల్ కార్యాలయానికి చేరుకునే వరకు గోదావరి కాలుష్య నివారణకు తీసుకోబోతున్న చర్యలను పవన్ కళ్యాణ్ అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రత్యక్షంగా ట్రీట్ మెంట్ ప్లాంట్ వద్దకు వెళ్లి వేరు చేస్తున్న వ్యర్థాలను సైతం చూశారు. ఆ వ్యర్థాలను ఏం చేస్తారని అడిగి తెలుసుకున్నారు. వ్యర్థ జలాలను శుద్ధి చేయడానికి ప్రస్తుతం ఎలాంటి శాస్త్రీయ పద్ధతి ఉపయోగిస్తున్నారని వివరాలు అడిగారు. నూతన విధానాలు వస్తున్నాయని దానికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని అధికారులకు సూచించారు. అక్కడి నుంచి నేరుగా పుష్కరాల పనుల సమీక్ష నిమిత్తం రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కార్యాలయానికి పవన్ కళ్యాణ్ చేరుకున్నారు. పవన్ కళ్యాణ్ తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పోలీసు హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ నరసింహ కిషోర్, రాజమండ్రి నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

KANCHARLA మనసులో మాట



# కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు భేష్

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**రాజమహేంద్రవరం ప్రతినిధి (మనసులో మాట), మే 25:**

నగరంలో నిరంతర నిఘా, పారిశుధ్య చర్యలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సోమవారం పరిశీలించారు. తెల్లవారుజాము నుంచి సీసీ కెమెరాలు, సాంకేతికత సాయంతో నగరంలోని వీధుల్లో జీవీపీల తొలగింపు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, పారిశుధ్య కార్మికుల పని తీరును సమర్థవంతంగా ఏ విధంగా పర్యవేక్షిస్తున్నదీ ఈ సందర్భంగా కమిషనర్ రాహుల్ మీనా డిప్యూటీ సీఎంకు వివరించారు. అలాగే సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానం చేయడం ద్వారా నగరంలోని ప్రతి కదలికను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖలో కూడా ఇటువంటి ఒక వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఇంచార్జి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంపై పవన్ తీవ్ర అసంతృప్తి

- గోదావరి పుష్కర పనుల్లో జాప్యంపై..
- ఇది సమిష్టి బాధ్యత.. ఎలా విస్మరిస్తున్నారని ఆగ్రహం
- కోస్తాంధ్ర బ్యూరో చీఫ్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

వచ్చే సంవత్సరం గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో పనులు నత్తనడకన సాగుతుసాగుతుడటంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. 'గోదావరి పుష్కరాల 2027' ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో పుష్కరాల ఏర్పాట్లపై రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. గోదావరి పుష్కరాల పనుల్లో జాప్యం.. అధికారుల తీరుపై పవన్ అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో పలు శాఖల అధికారులు, కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనులు ఎలా జరుగుతున్నాయని అధికా



రులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు పలు అంశాలపై దిశా



నిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, అందుకు తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలపై ఆయన సీరియస్ అయ్యారు. నదుల్లోకి ప్లాస్టిక్ వెళ్ళకుండా ఏమి చేయాలో చెప్పండని అధికారులను కోరారు. రాజమహేంద్రవరంలో గోదావరి నది పరిస్థితి, కాలుష్యం చూస్తుంటే..ఇది మన రాష్ట్రానికి సిగ్గుచేటన్నారు. ఇటువంటి పరిస్థితి తప్పనిసరిగా మారాలన్నారు. నదుల్లో ఒక్క ప్లాస్టిక్ కవర్ కూడా వెళ్ళకుండా ఉండాలంటే ఏమి చేయాలో చెబితే ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కాలుష్య నియంత్రణ అధికారులను ఉద్దేశించి అన్నారు. పుష్కరాల కోసం కాదు..శాశ్వత పరిష్కారం కోసం చర్యలు అవసరమన్నారు. గోదావరి నదిని తల్లితో సమానంగా భావించి పరిరక్షించాలని పవన్ పిలుపునిచ్చారు. ఆరు జిల్లాల కలెక్టర్లు సమగ్ర ప్రాజెక్టు నివేదిక ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ ఆదేశించారు. కాలుష్య హాట్ స్పాట్లపై బస్ లైన్ రిపోర్టు సిద్ధం చేయాలని సూచించారు. డ్రోన్ సర్వేతో మురుగు కాలువ కలయిక ప్రాంతాలను గుర్తించాలన్నారు. అలాగే పరిశ్రమలు 'జీరో డిశ్చార్జ్' విధానం అమలు చేయాలని సూచించారు. పరిశ్రమల సీఎస్ఆర్ నిధులతో నది సంరక్షణ చర్యలకు ప్రతిపాదనలు చేశారు. కాతేరు వద్ద 5 ఎంఎల్డీ ఎస్టీపీ ప్రతిపాదన, ధవళేశ్వరం వద్ద 10 ఎంఎల్డీ ఎస్టీపీ నిర్మాణ ప్రతిపాదన జరిగింది. అలాగే నాలుగు ధోబీ ఘాట్ ల ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ యూనిట్ల ప్రతిపాదన వచ్చింది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 50.6 ఎంఎల్డీ ఎస్టీపీ పనులు 85 శాతం పూర్తి ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ సూచించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పుష్కరాల్లో బయోడిగ్రేడబుల్ వస్తువుల వినియోగానికే అనుమతి ఉంటుందని, యాత్రికుల కోసం 550 హోమ్ స్టేలు సిద్ధం చేయబోతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ.. పుష్కర రద్దీ, ట్రాఫిక్ డైవర్షన్ పై కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ..14 రోజుల్లో సమగ్ర కార్యాచరణ నివేదిక అందజేయమని అధికారులను ఆదేశించారు.

# ఘనంగా ఖండవిల్లి లక్ష్మి జన్మదిన వేడుకలు..

- రాజానగరం అన్న క్యాంటీన్‌లో అన్నదానం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆంధ్ర, తెలంగాణ) మహిళా చైర్ పర్సన్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక దివాన్ చెరువులో ఉన్న ఖండవిల్లి లక్ష్మి నివాసానికి పెద్ద ఎత్తున చేరుకున్న రాజకీయ పార్టీల నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు, పాస్టరమ్మలు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు రాజానగరం అన్న క్యాంటీన్‌లో పేదలకు ఖండవిల్లి లక్ష్మి ఆధ్వర్యంలో పేదలకు అన్న సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజానగరం మాజీ ఎమ్మెల్యే, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ హాజరై స్వయంగా ఆహార పదార్థాలు వడ్డించారు. అనంతరం ఆమె నివాసం వద్ద బిలీవర్స్ ఈస్ట్రన్ చర్చ్ ఫాదర్లు కే రాజు, ప్రశాంత్, చినబాబు, కే విజయకుమార్ ప్రార్థనలు నిర్వహించి సన్మాన పత్రం, పుష్పమాలతో ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఫాదర్లు మాట్లాడుతూ ఎంతో గొప్ప మానవతా వాదిగా ఖండవిల్లి లక్ష్మి సమాజంలో అన్యాయానికి గురవుతు




న్న అభాగ్యుల వెంట నిలబడి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఆమెకు ఆ యేసు క్రీస్తు ఎల్లవేళలా దీవెనలు, ఆశీర్వాదాలు, సంపూర్ణ ఆరోగ్యం కలగ చేయాలని ప్రార్థించారు. రాజకీయంగా కూడా మంచి ఉన్నత పదవులు దక్కాలని ఆకాంక్షించారు. ఖండవిల్లి లక్ష్మి మాట్లాడుతూ తనపై ఇంత అభిమానం చూపుతున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. వారికి ఎటువంటి సమస్య వచ్చినా అండగా నిలబడతానని భరోసా ఇచ్చారు. అందరికీ అండగా నిలబడుతూ ముందుకు సాగుతానని తెలిపారు.

ఆమెకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజానగరం, కోరుకొండ, సీతానగరం, రాజమండ్రి సిటీ నుంచి పెద్ద ఎత్తున ఎంఆర్‌పీఎస్ నాయకులు, వివిధ దళిత సంఘాల నాయకులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు ఉన్నారు.

# నిత్యాన్నదాన ఆద్యుడు మొల్లేటి..

- రాజమండ్రి బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మొల్లేటి 101వ జయంతి
- ఇకపై జిల్లా వ్యాప్తంగా మొల్లేటి పేరున సేవా కార్యక్రమాలు
- దేవాలయాల్లో అన్నదానం ప్రారంభించిన ఘనుడని పలువురు ఘన నివాళి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

రాష్ట్రంలోనే తొలి సారిగా దేవాలయాలలో నిత్యాన్నదానాన్ని ప్రారంభించిన మహోన్నత వ్యక్తి కీర్తి శేషులు మొల్లేటి రామస్వామని విశ్రాంత డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ అప్పారి జయప్రకాష్ అన్నారు. సోమవారం ఉదయ స్థానిక లాలా చెరువులో గల స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు, బీసీ నాయకుడు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ మొల్లేటి రామస్వామి 101వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జయప్రకాష్ మాట్లాడారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అప్పనపల్లి గ్రామంలో సాధారణ కొబ్బరి వ్యాపారిగా ఉన్న రామస్వామి తన వ్యాపారంలో తిరుపతి వేంకటేశ్వర స్వామికి వాటా ఇచ్చి, లాభాల్లో వాటాను సంవత్సరానికి ఒక సారి తిరుపతి వెళ్ళి స్వామికి సమర్పించే వారు. ఒక సారి స్వామి కలలో కనిపించి, ఇంత దూరం ఎందుకు వస్తున్నావు, నేను నీ వ్యాపార స్థలంలోనే ఉన్నానని స్వామి కలలో చెప్పినట్లుగా ప్రతీతి. మరుసటి రోజు కొబ్బరి కాయల రాశిలో నాగుపాము, ఒక బాల వెంకటేశ్వరుని ఫొటో కనిపించాయట. ఆ ఫొటోను అదే స్థలంలో పెట్టి పూజలు చేయడం ప్రారంభించారు. క్రమంగా ఇది బాల బాలాజీ ఆలయం గా దక్షిణ భారతదేశం అంతటా ప్రాముఖ్యతను సంపాదించిందని అన్నారు. తొలుత నగరంలోని బీసీ ప్రముఖులు రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు నయనాల కృష్ణారావు మాట్లాడుతూ లక్షలాది మందికి భోజనం పెట్టిన రామస్వామికి స్వర్ణాంధ్ర రాంబాబుకి సారూప్యత ఉందని, రాంబాబు కూడా రోజూ వెయ్యి మందికి భోజనం పెడుతున్నారని కొనియాడారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన ధ్యేయం

- ప్రెస్ క్లబ్ ఎన్నికలకు రంగం సిద్ధం...
- ఎండలు తీవ్రత తగ్గిన వెంటనే ప్రక్రియ ప్రారంభం...
- క్లబ్ అధ్యక్షుడు అచ్యుత రామారావు వెల్లడి.
- క్లబ్ సభ్యులు , జర్నలిస్ట్ గంగాధర్ కు క్లబ్ చేయూత
- రైస్ బ్యాగ్ లు, నిత్యవసర సరుకులు అందజేత



**కాకినాడ (మనసులో మాట) మే 25**

కాకినాడ ప్రెస్ క్లబ్ (రిజిస్టర్ నెంబర్ 383/2021) సభ్యుల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పీతల అచ్యుత రామారావు సోమవారం తెలిపారు . ఎండలు తీవ్రత తగ్గిన వెంటనే పది పన్నెండు రోజుల్లో ప్రెస్ క్లబ్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. క్లబ్ సభ్యులు ఎవరైనా అనారోగ్యంగా ఉంటే వెంటనే ఆయా కుటుంబానికి బియ్యం తో పాటుగా నిత్యవసర సరుకులు అందజేయడం జరుగుతుందని అధ్యక్షుడు రామారావు తెలిపారు. క్లబ్ సభ్యుల్లో ఎవరికైనా అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని అధ్యక్షుడు రామారావు విజ్ఞప్తి చేశారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై ఆపరేషన్ చేయించుకుని అనారోగ్యంగా ఉన్న ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్ట్ గంగాధర్ ను సోమవారం కాకినాడ గోడారిగుంట వద్ద ఆయన నివాసంలో కాకినాడ ప్రెస్ క్లబ్ పెద్దలు మోహన్, అధ్యక్షుడు రామారావు, సెక్రటరీ శోభన్ బాబు, కోశాధికారి శ్రీనివాసరావు, పలువురు సీనియర్ జర్నలిస్టులు, సభ్యులు సంయుక్తంగా కలుసి ఆయన యోగ క్షేమాలతో పాటుగా జర్నలిస్ట్ గంగాధర్ ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యం లో అధ్యక్షుడు రామారావు క్లబ్ సభ్యులు అజయ్ సంయుక్తంగా సమకూర్చిన 50కేజీల సన్న బియ్యం, రెండు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులను జర్నలిస్ట్ గంగాధర్ కుటుంబానికి కాకినాడ ప్రెస్ క్లబ్ పెద్దలు అందజేశారు. ఈ సందర్భంగా కాకినాడ ప్రెస్ క్లబ్ సేవలను జర్నలిస్ట్ గంగాధర్ కొనియాడారు. ప్రెస్ క్లబ్ యొక్క సేవలను ఎన్నటికి మరువలేనని జర్నలిస్ట్ గంగాధర్ తెలిపారు . గంగాధర్ అనారోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుని ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ స్వంత నిధులతో మందులు అందజేసిన అజయ్ కలర్ లాబ్ అధినేత, జర్నలిస్ట్ అజయ్ సేవలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు లక్ష్మీనారాయణ , 99 శ్రీనివాస్, రామ్ జీ, సత్తిరాజు, రవి, శాస్త్రి, శ్రీనివాసరావు, రాజేష్, మనోహర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణం శంకుస్థాపన

- గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ శ్రీనివాస్

**రాజోలు, మే 25, మనసులో మాట:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం పొన్నమండ గ్రామంలో రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆదేశాలుతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర నిర్మాణానికి గోదావరి డెల్టా సెంట్రల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాజోలు ఎంపీపీ కదలి దుర్గ సోమవారం శంకుస్థాపన చేశారు. దీని నిర్మాణానికి రూ. 35 లక్షల నిధులు మంజూరయ్యాయి.స్థలదాత రుద్రరాజు రాజేష్ వర్మ ఇచ్చిన స్థలంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరర్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం లో రాజోలు మండలం ఎంపీడీవో వెంకటేశ్వరరావు, వైద్య అధికారి మణికుమార్, చేకూరి సింగరాజు, చేకూరి చంటిరాజు, దాకే ఏడుకొండలు, మోకా ఏడుకొండలు, కదలి వెంకటేశ్వరరావు, కదలి మోహన్, కదలి సత్యనారాయణ, కుసుమ సత్యనారాయణ, కదలి మురళి, యల్లమెల్లి సుదీర్, శ్రీనివాస్, సూపర్వైజర్ త్రినాధ రావు, పంచాయతీ సెక్రెటరీ విజయభాను, ఏఎన్ఎంలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పీఎం స్వానిధి పథకంపై అవగాహన, సమీక్షా సమావేశం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

స్థానిక రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో పీఎం స్వానిధి పథకంపై సోమవారం అవగాహన, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా పీడీ టీ కనక రాజు మాట్లాడుతూ..పీఎం స్వానిధి పథకం కింద గత సంవత్సరాల వరకు పట్టణ ప్రాంతాలలో గుర్తించిన వీధి వ్యాపారస్తులకు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పట్టణ ప్రాంతాలకు సమీపంలోని సెన్సెస్ టౌన్స్ గ్రామాలైన హుకుంపేట, మోరంపూడి, కాతేరు, ధవళేశ్వరం, వెంకటనగరం, బొమ్మూరు, తొర్రేడు, పిడింగొయ్య ప్రాంతాలలోని వీధి వ్యాపారస్తులకు కూడా కేంద్ర ప్రభుత్వ నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ ద్వారా రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు అందినట్లు తెలిపారు. ఈ మేరకు రాజమహేంద్రవరం సమీప గ్రామాలలో ఎన్యుమరేటర్ల ద్వారా వీధి వ్యాపారస్తుల సర్వే నిర్వహించినట్లు తెలిపారు. అలాగే వీధి వ్యాపారస్తులకు స్వానిధి రుణాల మంజూరు ప్రక్రియపై ఎన్యుమరేటర్లకు సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. ఆయా గ్రామాలలోని వీధి వ్యాపారస్తులు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలంటే నగరపాలక సంస్థలోని మెప్మా విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీడీఓ కే సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, జిల్లా సిబ్బంది పీ శ్రీదేవి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వీ రామలక్ష్మి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం నైతిక భాధ్యత




- 14 వ సర్కిల్ లో ఆపరేషన్ క్లిన్ స్వీప్

**కాకినాడ (మనసులో మాట) మే 25**

ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ రూరల్ 14వ సర్కిల్ లో కరణం గారి జంక్షన్ నుండి మధురా నగర్ బ్యాంక్ సెంటర్ రోడ్డు మార్గం వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాకినాడ పట్టణ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్, కాకినాడ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా పాల్గొని పారిశుద్య కార్మికులతో కలిసి స్వచ్ఛత పనుల్లో చురుకుగా పాల్గొన్నారు. ఒక రాష్ట్రం ఒక పరిశుభ్రత లక్ష్యం అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాబా ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తమ నైతిక బాధ్యతగా భావించాలని పిలుపు నిచ్చారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్వచ్ఛమైన వాతావరణ నిర్మాణానికి ప్రతి కుటుంబం సహకరించాలని వారు సూచించారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని, ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరమవుతాయని బాబా తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రజలు సహకరించి పరిశుభ్రమైన కాకినాడ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు ఎం హెచ్ ఓ పృథ్వీ శరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గారావు, పలివెల త్రిమూర్తులు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, కోనాల కృష్ణ, ఈశ్వర్, ఇంటి రాజేష్, మధు, పద్మకల్యాణి, రామారావు, రాజు, సెక్రటరీలు, సిబ్బంది, పెంకె సత్యనారాయణ, ములస నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ బోదిరెడ్డి సూర్యారావు వర్ధంతి

**ఏలేశ్వరం (మనసులో మాట) మే 25**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఏలేశ్వరం పట్టణానికి చెందిన దివంగత లింగవరం గ్రామ మాజీ సర్పంచ్ బొధిరెడ్డి సూర్యారావు వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు ఏలేశ్వరం పట్టణ టీ డి పి యువ నాయకుడు బొదిరెడ్డి గోపి ఆధ్వర్యంలో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సోమవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గోపి యువసేన ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి,టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద రోగులకు మజిగ పంపిణీ చేపట్టారు. బాలింతలకు రోగులకు అన్నదానం చేపట్టారు.ఈ కార్యక్రమం లో అన్నవరం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దనేకుల భద్రం,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్, అనంతరపు రాజు, ఎండగుడి నాగబాబు, మామిడి లలిత, పతివాడ అఖిలేష్, కిలారి రామచంద్రరావు, జిత్తుక శ్రీను శంఖాన్ని బాబ్జి, రాతికింది సతీష్, గొల్లపూడి త్రిమూర్తులు కరోతి గాంధీ, బుర్ర అప్పలరాజు, సుంకర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు



## కాకినాడ ప్రధాన రిజిస్టర్ కార్యాలయం వద్ద ప్రజల కనీస అవసరాలు ఏర్పాటు చేయండి..

**కాకినాడ (మనసులో మాట) మే 25**

ప్రభుత్వానికి ఆదాయం ఇచ్చే శాఖ లో ముఖ్యమైన శాఖ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఒకటి. అలాంటి చోట ప్రజల కు కనీస అవసరాలు కూడా ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేయలేదని జిల్లా వినియోగదారుల ప్రొటెక్షన్ కౌన్సిల్ మెంబెర్ రెడ్డి విజయ రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటన లో సోమవారం తీవ్రంగా ఆరోపించారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక




# జిల్లాలో నూరు శాతం అక్షరాస్యత సాధనకు సమిష్టిగా కృషి చేయాలి

- **జిల్లాలో 2027 సెప్టెంబరు నాటికి సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యం**
- **జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

తూర్పు గోదావరి జిల్లాలో 2027 సెప్టెంబరు నాటికి నూరు శాతం అక్షరాస్యత సాధించేందుకు అన్ని సమన్వయ శాఖలు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతా రామమూర్తి ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిర్వహించిన అక్షరాంధ్ర సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జూలై 21 నుంచి ప్రారంభం కానున్న రెండో విడత అక్షరాంధ్ర కార్యక్రమం కోసం జిల్లాలో 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల సుమారు 78,454 మంది నిరక్షరాస్యులను గుర్తించినట్లు తెలిపారు. వీరికి మొత్తం 100 గంటల పాటు శిక్షణ అందించనున్నట్లు వివరించారు. ఇందులో 15 గంటలు ఆడియో, వీడియో పాఠాలు, 40 గంటలు తరగతి గది శిక్షణ, మరో 45 గంటలు అభ్యాసన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. జూలై 21 నుంచి వచ్చే ఏడాది మార్చి 15 వరకు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా 100 రోజుల శిక్షణ అనంతరం వారు అక్షరాస్యులుగా మారటంతో పాటు ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతను కూడా పొందగలరని తెలిపారు. ప్రతి పది మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్ టీచర్‌ను నియమించి, గ్రామ స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలు లేదా కమ్యూనిటీ హాళ్లలో ప్రతి రోజూ సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని అక్షరాస్యులుగా మారాలని పిలుపునిచ్చారు.

శిక్షణా కార్యక్రమం వివరాలను అక్షరాంధ్ర జిల్లా నోడల్ అధికారి అనిశెట్టి వెంకట్రావు రెడ్డి వివరించారు. అక్షరాంధ్ర కార్యక్రమం అమలులో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో సమన్వయంతో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గుర్తించిన నిరక్షరాస్యులకు దశల వారీగా శిక్షణ అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని, వాలంటీర్లు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. శిక్షణ అనంతరం నిర్వహించే మూల్యాంకన పరీక్షల ద్వారా అక్షరాస్యత స్థాయిని నిర్ధారించనున్నట్లు తెలిపారు. ఈ సమన్వయ కమిటీ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ బీ నగేష్, సీపీఓ ఎల్ అప్పలకొండ, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ డీడీ కే రత్నకుమారి, వయోజన విద్యా శాఖ పర్యవేక్షకులు మహాలక్ష్మీ, ఎలిపే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- **జెసి వైఖోమ్ నిధియాదేవి**

**అమలాపురం (మనసులోమాట) మే25:**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుసంపూర్ణ అక్షరాస్యత కలిగిన జిల్లా గా తీర్చిదిద్దడమే లక్ష్యం గా అక్షర ఆంధ్ర రెండో దశ కార్యక్రమాన్ని అత్యంత ప్రతి ష్ఠాత్మకంగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి అధికారులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు అక్ష రాంధ్ర రెండో దశ కార్యక్రమం సన్నద్ధత పై సమన్వయ సమా వేశం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్డిఆ ర్డిఏ, మెప్మా, స్వర్ణ వార్డు స్వర్ణ గ్రామ, డ్వామా అధికారులు శాఖల వారీగా గుర్తించిన నిరక్షరా స్యులు అయిన స్త్రీ పురుషుల వివరాలను మరియు వాలం టీర్లు వివరాలను గుర్తించి అక్షరాంధ్ర యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ నమోదు ప్రక్రియను ఈ నెల 28 నుండి జూన్ 30 వరకు చేపట్టి పూర్తి చేయాలన్నారు. జూన్ జూలైలలో రాష్ట్ర జిల్లా మండల స్థాయిలో రిసోర్స్ పర్సన్ కు శిక్షణ కార్యక్రమాలు నిర్వ హించాలని, జూలై 1 నుండి 20 వరకు మున్సిపల్ స్థాయిలో వాలంటీర్లకు శిక్షణను నిర్వహించాలన్నారు. జూలై 21 నుండి తరగతుల ప్రారంభించి మార్చి 15, 2027 వరకు నిర్వ హించాల న్నారు. సుమారు 100 గంటలు బోధనా సమయం ఉంటుందని దీనిలో 15 గంటల పాటు ఆడియో విజువల్ కంటెంట్ పై 40 గంటల పాటు బోధనా కార్యక్రమాలు 45 గంటల పాటు ప్రాక్టికల్స్ ను అంగన్వాడి కేంద్రాలు కమ్యూనిటీ సెంటర్ల నందు ఈ తరగతులు నిర్వ హించాలన్నారు. హైబ్రిడ్ మోడల్ ఆన్లైన్ ఆఫ్ లైన్ మోడల్ లో తరగతు లు జరుగుతాయన్నారు సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు తరగతులు నిర్వ హించాలన్నారు మొదటి దశ విజయ వంతం కావడంతో, రెండో దశను మరింత పక్కా ప్రణాళికతో, ఆధునిక సాంకే తికతను జోడించి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. వయోజనులకు విద్యా అవ కాశాల లక్ష్యంగా రెండవ దశ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందన్నారు.

చదువుకు దూరమైన 15 ఏళ్ల నుండి పైబడిన వయోజను లను అక్షరాస్యులు గా మార్చడం దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతా ల్లోని మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సాధించాల న్నారు. వినూత్న విధానాలు సాంకేతికత తో పాటుగా డిజిటల్ అక్షరాస్యత దిశగా కేవలం రాయడం, చదవ డం మాత్రమే కాకుండా మొబై ల్ ఫోన్ల వినియోగం, ఆన్ లైన్ బ్యాం కింగ్, ప్రభుత్వ పథకాల యాప్‌లను ఉప యోగించడం వంటి డిజిటల్ లిటరసీని కూడా ఈ దశలో నేర్పిస్తున్నారన్నారు. ఈ లర్నింగ్ టూల్స్ స్వచ్ఛంద విద్యా వాలంటీర్ల సహాయంతో పాటు, సులభంగా అర్థమయ్యే ఆడి యో విజువల్ కంటెంట్ ద్వారా అక్షరాలను బోధిస్తు న్నారన్నారు. వాలంటీర్ల పాత్ర చదువుకున్న స్థానిక యువత, ఉపాధ్యా యు లు, మరియు రిటైర్డ్ ఉద్యో గులను అక్షర సిపాయిలు లేదా విద్యా వాలంటీర్లుగా భాగస్వామ్యం వహించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల అనుసం ధానంతో ప్రతి గ్రామంలోని నిరక్షరా స్యులను గుర్తించి, వారిని సచివాలయాల పరిధిలో మ్యాపింగ్ చేయడం ద్వారా ఈ కార్యక్రమాన్ని పర్యవే క్షిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న నిరక్షరాస్యత శాతాన్ని గణనీయం గా తగ్గించి, వంద శాతం అక్షరాస్యత దిశగా అడుగులు వేయాల న్నారు. ప్రజల్లో సామాజిక స్పృహ, ఆరోగ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగా హన పెంచడం జరుగు తుందన్నారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఉన్న మండ లాల్లో నిరక్షరాస్యుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసి, ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు అధికారిక యంత్రాంగం కసరత్తు చేస్తో ందన్నారు ఈ కార్యక్రమంలో వయోజన విద్య నోడల్ అధికారి ఎం విజయ భాస్క రరావు, ఐసిడిఎస్ పిడి నాగమణి, స్వర్ణ గ్రామం స్వర్ణ వారి ఆఫీసర్ విజయలక్ష్మి ఉపవిద్యాశాఖ అధికారి సూర్య ప్రకాశం డిపిఎం విజయ్ కుమార్ మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోహిణి కార్తె ప్రారంభం

**మండపేట (మనసు లో మాట ) మే 25**

ప్రస్తుతం తీవ్రంగా వాడాగాల్పులు తీవ్రంగా ఉన్నందున షాపు యాజమాన్యం వారు తమ వద్ద పనిచేసే కార్మికులకు బయట తిరిగే పనులను ఉదయం 11గంటల లోపు సాయంత్రం 4 దాటిన తరువాత మాత్రమే పంపాలన్నారు. ఎండ లో అత్యవసర పనులకు మాత్రమే కార్మికులను బయటకు పంపించాలనే యజమానులకు వివరించారు. అవకాశం వున్నంతవరకు ఈ ఎండలో బయటకు పంపకుండా చల్ల బడిన తరువాత పనులు చేయించుకోవాలన్నారు. మండపేట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, కాశి శివ నాగ మల్లేశ్వర రావు షాపుల యాజమానులకు సూచించారు. పనులు చేయు ప్రదేశం లో వడదెబ్బ నివారణకు అవసరం ఐన అత్యవసర మందులు, ఓ అర్ ఎస్ పాకెట్స్, చల్లని త్రాగు నీరు, మజ్జిగ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ముందు ముందు ఎండలు మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం అయిందని, యాజమాన్య కార్మికులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఇటుక బట్టి కార్మికులకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# 'అంతర్జాతీయ తప్పిపోయిన బాలల దినోత్సవం.. అవగాహనా కార్యక్రమం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రాజమహేంద్రవరంలోని ఏకలవ్య చిల్డ్రన్స్ హోమ్‌లో 'అంతర్జాతీయ తప్పిపోయిన బాలల దినోత్సవ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పద్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 25న అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇది కేవలం జ్ఞాపక దినం మాత్రమే కాకుండా, పిల్లల భద్రతపై సమాజానికి హెచ్చరిక, బాధ్యతను గుర్తు చేసే రోజు అన్నారు. 1979 మే 25న అమెరికాలో ఈటన్ పాట్జ్ అనే ఆరు సంవత్సరాల బాలుడు అదృశ్యమైన సంఘటన అనంతరం ఈ దినోత్సవాన్ని ప్రారంభించిన ట్లు వివరించారు. ఒక పిల్లవాడి నవ్వు ఆ కుటుంబాలకు ప్రపంచం అన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. భారత దేశంలో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక పిల్లవాడు తప్పిపోతున్నాడని, పిల్లల భద్రత పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అప్రమత్తంగా ఉండాలని డీఎల్ఎస్ఏ ఎల్ఏడీసీ బీ జగదీష్ సూచించారు. తెలియని వ్యక్తులతో వెళ్లకూడదని, అత్యవసర పరిస్థితుల్లో గట్టిగా అరవడం, పెద్దలకు వెంటనే సమాచారం ఇవ్వడం వంటి జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అదే విధంగా పిల్లల ఫోటోలను తరచూగా అప్‌డేట్ చేసుకోవడం, పిల్లలతో ప్రతిరోజూ మాట్లాడటం, వారిని ప్రేమతో ప్రోత్సహించడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 100 పోలీసు, 181 మహిళా హెల్ప్‌లైన్ నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీడీపీవో పద్మ, డీఎల్ఎస్ఏ ఎల్ఏడీసీ బీ జగదీష్, పీ విజయ్ భాస్కర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్ అనంత ప్రదీప్, రక్షణ అధికారి జీ క్రాంతిలాల్, పీఎల్‌వీ ఎస్ వీరబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



మనసులో మాట

# అర్జీలను పరిష్కరించే బాధ్యత సంబంధిత అధికారులదే

- **జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**రంపచోడవరం (మనసులో మాట,)మే 25 :-**

ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కు వచ్చిన సమస్యల దరఖాస్తులను పరిష్కరించే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో పిజిఆర్ఎస్ కు వచ్చిన సమస్యల దరఖాస్తులు పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ,పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కు వచ్చిన సమస్యలు పరిష్కరించినది లేనిది ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సంప్రదించడం జరుగుతుందని ఆయన అన్నారు.ప్రతివారం వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్లో వచ్చిన వాటిని సంబంధిత దరఖాస్తుదారునితో ఫోన్లలో మాట్లాడి ఆయా దరఖాస్తులపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.ప్రతివారం పిజిఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తులు నిబంధన




ప్రకారం పరిష్కరించే బాధ్యత సంబంధిత హెచ్వోడీలపై ఉందని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ కు వచ్చిన సమస్యల దరఖాస్తులను పరిష్కారం కొరకు పెద్దపీట వేయడం జరిగిందని ఆయన అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయుచున్న పథకాలు లబ్ధిదారులకు అందుచున్నది లేనిది లబ్ధిదారులతో ఐవిఆర్ ఎస్ కాల్స్ ద్వారా ప్రభుత్వ పథకాలు సక్రమం గా అందించినవి లేనిది సంబంధిత లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.ప్రతి సోమవారం వచ్చిన దరఖాస్తుల దారులతో మాట్లాడి దరఖాసుదారుడు సంతృప్తి పరంగా చెందే విధంగా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. పి జి ఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తులను పి జి ఆర్ ఎస్ కు సంబంధించిన అధికారులు సిబ్బంది సంబంధిత దరఖాస్తుదారులతో ఎప్పటికప్పుడు సంప్రదించాలని అదేవిధంగా పి జి ఆర్ ఎస్ కు వచ్చిన దరఖాస్తులను నూటికి నూరు శాతం పరిష్కార మార్గాలు చూపించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి. అంబేద్కర్, ఏపీవో జనరల్ డివిన్వి రమణ,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ షరీఫ్,జిల్లా విద్యాశాఖ అధికారి త్రిమూర్తులు,జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, పీహెచ్ఓ నరేంద్ర కుమార్, డి డి ఓ వెంకటనారాయణ, డి ఈ బిందు,ఆర్టీవో రాజేష్ కుమార్,డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి సరిత,డిఆర్డిఏ పిడి డాక్టర్ .రత్నాకర్ రావు,డిసిహెచ్ఓ సాంబశివరావు,పిజిఆర్ఎస్ నోడల్ అధికారి శ్రీనివాస్ విశ్వనాథ్,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలి

- **జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పీజీఆర్ఎస్‌లో 145 అర్జీలు స్వీకరణ**
- **జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

జిల్లాలో ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో మొత్తం 145 అర్జీలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందుతున్న ప్రతి అర్జీని సంబంధిత అధికారులు తప్పని సరిగా 24 గంటల్లో పరిశీలించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాలని ఆదేశించారు. ప్రజలకు సమయ పాలనతో సేవలు అందించడం ప్రతి అధికారి బాధ్యత అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత కాలపరిమితిలో అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.



దూర ప్రాంతాల నుంచి ఎన్నో ఆశలతో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ జిల్లా స్థాయి అధికారులు నిర్దేశిత గడువులోగా అర్జీల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని, అర్జీదారులకు సకాలంలో సమాచారం అందిస్తూ పారదర్శకత పాటించాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలని, ప్రజల ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి నూటికి నూరు శాతం సంతృప్తికర పరిష్కారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ ఎల్ అప్పలకొండతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్-డీజిల్ ధరలు నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

**జగ్గంపేట (మనసులో మాట) మే 25**

పెంచిన పెట్రోల్‌డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ లో రైతు కూలీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ వారం రోజుల వ్యవధిలోనే నాలుగుసార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగాయని ఈ ధరలను నిర్మూలించడంలో నరేంద్ర మోడీ విఫలమయ్యారని ఆయన




విమర్శించారు.ఈ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుదలతో నిత్యవసర వస్తువులు పెరిగిపోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. రైతులు సకాలంలో పండించిన ధరలకు గిట్టుబాటు ధర ఉండడం లేదు కానీ పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో అటు రైతులు ఇటు సామాన్య ప్రజలు, చిన్న చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.పెట్రోల్ డీజిల్ ధరలు నిర్మూలించడానికి ఒక కమిటీ వేయాలని, అలాగే పెరిగిన ధరలను నిర్మూలించలేకపోతే ప్రధానమంత్రి పదవి నుంచి పక్కకు తప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని లేనియెడల ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగవల్లి నగర్ నాయకులు డాన్ శ్రీను, మంగయమ్మ, లక్ష్మణరావు, సూరిబాబు,శ్రీను, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



# బందనపూడిలో రూ.36 లక్షలతో గ్రామ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి శంకుస్థాపన

- **ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
- **కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం**

**కాజులూరు , మనసులో మాట, మే 25**

బందనపూడి గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.36 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రామ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం,ఎంపీడీఓ జె.రాంబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న ఈ నిర్మాణం గ్రామీణ ప్రజలకు మరింత చేరువలో వైద్య సేవలు అందించనున్నట్లు వాసంశెట్టి సత్యంతెలిపారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందనీ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనేలక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తోందని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన విద్య,వైద్యం,తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోందన్నారు. గ్రామ హెల్త్ క్లినిక్ నిర్మాణం పూర్తయిన అనంతరం బందనపూడి గ్రామ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ స్థాయికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని వాసంశెట్టి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దేగల తిరుమల వేణి, కూటమి పార్టీ నాయకులు దేగల నాగేంద్ర సలాది సాయిబాబు , గ్రామ పెద్దలు, పంచాయతీరాజ్ జే ఈ శంకర్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం

**రిపోర్టర్ స్వామి, మండపేట న్యూస్ ;**



ప్రస్తుతం తీవ్రంగా వాడాగాల్పులు తీవ్రంగా ఉన్నందున షాప్ యాజమాన్యం వారు తమవద్ద పనిచేసే కార్మికులకు బయట పనులను ఉదయం 11గంటల లోపు సాయంత్రం 4 తరువాత పురామయంచాలని, ఎండ లో అత్యవసర పనులకు మాత్రమే కార్మికులను బయటకు పంపించాలనే యజమానులకు వివరించారు.అవకాశం వున్నంతవరకు ఈ ఎండలో బయటకు పంపకుండా చల్ల బడిన తరువాత పనులు చేఇంచుకోమని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మండపేట కాశి శివ నాగ మల్లేశ్వర రావు యాజమాన్యం వారికి హెచ్చరిక చేశారు. పనులు చేయు ప్రదేశం లో వడదెబ్బ నివారణకు అవసరం ఐన అత్యవసర మందులు, ఓర్స్ పాకెట్స్, చల్లని త్రాగు నీరు, మజ్జిగ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఇంక ముందు కూడా ఎండలు పెరుగుతాయని వాతావరణ శాఖ నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం కావస్తుందని యాజమాన్యం కార్మికులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఇటుక బట్టి కార్మికులకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బట్టి పని ప్రాంత లో నీటిని ప్రతి రోజు ఉదయం, సాయంత్రం చల్లమని పేర్కొన్నారు. జాగ్రతల గురించి కరపత్రం ను అందించారు.



## ప్రతి ఆడబిడ్డను పాఠశాలలో చేర్పించే బాధ్యత ప్రభుత్వంతోపాటు తల్లిదండ్రులదే

- **జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**రంపచోడవరం, (మనసులో మాట) మే 25 :-**

ప్రతి ఆడబిడ్డను పోలవరం జిల్లాలోని ప్రభుత్వంతోపాటు తల్లిదండ్రులు పాఠశాలలలో జాయిన్ చేసి ఉన్నతమైన చదువులు చదువుకునే విధంగా బాలికలను ప్రోత్సహించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్‌కుమార్ బాలికల తల్లిదండ్రులను కోరారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో అడ్డతీగల మండలం సోమన్న పాలెం గ్రామానికి చెందిన గిరిజన బాలిక అయినటువంటి బూడిద లోవకుమారి విశాఖపట్నంలో లా పూర్తిచేసి మాస్టర్ లా చేయుటకు జిల్లా కలెక్టర్ వారిని ఆర్థిక సహాయం చేయమని కోరడం జరిగింది. లా పూర్తిచేసిన బూడిద లోవకుమారిని జిల్లా కలెక్టర్ కే దినేష్‌కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ సాల్వలతో సత్కరించి సన్మానించారు. బూడిద లోవ కుమారి తల్లిదండ్రులైనటువంటి బూడిద దేవుడు, బూడిద లక్ష్మీదేవి కూలి పనులు చేసుకుంటూ వీరి కుమార్తెను న్యాయవాదిగా చదివించడం చాలా గొప్ప విశేషమని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలోని ప్రతి గిరిజన బాలికలు తల్లిదండ్రులకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా చదివించాలని అందుకు జిల్లా యంత్రాంగం ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలోని బాల బాలికలను స్కూల్లో జాయిన్ చేసే బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులకు ఉందని అందుకు విద్యాశాఖ ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో ఉచిత విద్య, ఉచిత భోజన వసతి సౌకర్యంతో పాటు విద్యార్థులకు కావలసినటువంటి మెటీరియల్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి. అంబేద్కర్,ఏపీవో జనరల్ డివిఎస్వి రమణ,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ షరీఫ్,జిల్లా విద్యాశాఖ అధికారి త్రిమూర్తులు,జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, పీహెచ్‌ఓ నరేంద్ర కుమార్,డి డి ఓ వెంకటనారాయణ,డి ఈ బిందు,ఆర్టీవో రాజేష్ కుమార్,డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి సరిత,డిఆర్డిఏ పిడి డాక్టర్.రత్నాకర్ రావు,డిసిహెచ్‌ఓ సాంబశివరావు,పిజిఆర్ఎస్ నోడల్ అధికారి శ్రీనివాస్ విశ్వనాథ్,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగర లో వడగాల్పులు తో వృద్ధురాలు మృతి....

**మండపేట, (మనసులో మాట) మే 25**



కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో వడ గాల్పులు కు వృద్ధురాలు మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అంగర దళిత వాడ కు చెందిన పోలినాటి పాప(65) వడ గాల్పులు వల్ల మృతి చెందారు. ఆమె కు భర్త సుబ్బారావు . ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బీసీ కాలనీలో అద్దెకు ఉంటున్న చిన్న కుమారుడు ఇంటి నుండి సుమారు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన ఇంటికి వెళుచుండగా మార్గమధ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్కు సమీపంలో ఈ ఘటన జరిగిందని స్థానికులు వెల్లడించారు

# పీజీఆర్ఎస్ లో అందిన అర్జీలకు శాశ్వత పరిష్కారం

- **అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణిత గడువులోపు పరిష్కరించాలి...**
- **అధికారుల ఆదేశించిన...**
- **జిల్లా కలెక్టర్లకు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**కాకినాడ (మనసులో మాట) మే 25**





ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జరిగాయి.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ. శ్రీనివాసరావు, డ్వామా పీ.డీ ఎస్. మధుసూదన్, డీఎల్డీవో వాసు దేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లాలోని చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 316అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలోను, రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా ఆడిట్ నిర్వహిస్తుందన్నందున అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ శాఖలలో నమోదైన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు అర్జీల సక్రమ పరిష్కారానికి నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదే విధంగా కాకినాడ కలెక్టరేట్ లో ఏర్పాటు ఎమర్జెన్సీ ఖకాల్ సెంటర్ కు వచ్చిన సమస్యలకు తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**రెవెన్యూ క్లినిక్ కు 61 అర్జీలు..**

రెవిన్యూశాఖలో సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతివారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలుపైన జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్వో డా.టి.తిప్పే నాయక్ కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్. మల్లి బాబు, పెద్దాపురం ఆర్. డి.ఓ. ఎన్.శ్రీధర్, కెఆర్ ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం 61 అర్జీలు అందాయని డీఆర్వో తిప్పే నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను సకాలంలో పూర్తిగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ

- **చలివేంద్రాన్ని ప్రారంభించిన డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ**

**జగ్గంపేట (మనసులో మాట) మే 25**



స్థానిక గోకవరం రోడ్డులో గల పెన్షనర్స్ భవనం వద్ద బాటసారులు ,ప్రయాణీకుల సౌకర్యార్థం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని వాకర్స్ హెల్త్ క్లబ్ జగ్గంపేట అధ్యక్షుడు పొట్టి వీర్రాజు అనే రాజేష్ అధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది.ఈ చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన వాకర్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ తప్పిదాలు వల్లనే ఈ తీవ్రమైన ఎండలు కాస్తున్నా యని చెట్లను పెంచక పోవడం వలనను , ప్రతి ఒక్కరూ అత్యధికముగా ప్లాస్టిక్ సంచులను , వాహనాలను వినియోగించడం కారణాల వల్లను ప్రతి సంవత్సరము ఎండ వేడి తీవ్రమగుతున్నదని ఎవరో కొంతమంది సమాజం పట్ల బాధ్యత రహితంగా ప్రవర్తిస్తుంటే ఫలితం అందరూ అనుభవించ వలసి వస్తున్నదని రాబోయే కాలంలో 50 డిగ్రీలు వేడితో వడ గాల్పులు వీయడం జరిగితే పిల్లలు ,ముసలి వాళ్లు , నిరుపేదలు బ్రతకడం కష్టమని , ఎప్పటికైనా ప్రతి ఒక్కరూ బాధ్యత తో ఇంధనాన్ని పొదుపుగా వాడుతూ పర్యావరణం పెంచే విధంగా చెట్లు పెంచి,ప్లాస్టిక్ ను నివారించుటకు చేతి సంచులు ఉపయోగించాలని, పక్షులకు ,జంతువులకు నీటి తొట్లు ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం పాదచారులకు , వాహనదారులకు , ప్రయాణికులకు , ఇతరులకు చల్లటి మజ్జిగను అధిక మొత్తంలో పంపిణీ చేశారు ఈరోజు మజ్జిగ పంపిణీ క్లబ్బు వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త కొండ బాబు సౌజన్యంతో ఏర్పాటు చేయడమైనదని బులిటన్ ఎడిటర్ ముమ్మిడివరపు సూర్యనారాయణ మూర్తి తెలియజేశారు. వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పొట్టి రాజేష్ , క్యాబినెట్ సెక్రటరీ యం. మల్లేశ్వరరావు , కోశాధికారి వెత్సా నాగ సత్య , జోనల్ చైర్ పర్సన్ ముమ్మిడివరపు సురేష్ , జాలివాకర్ పుర్రె సూరన్న , కొత్త నాగ పండు పలువురు వాకర్సు పాల్గొన్నారు.



## వడదెబ్బకు మృతి చెందిన అప్పన్న కుటుంబానికి ప్రభుత్వం

- **25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలి**
- **కలెక్టర్ కు సి. ఐ. టి.యు వినతి పత్రం.**

**కాకినాడ (మనసులో మాట) మే 25**

కాకినాడ రూరల్ సర్పవరం గ్రామ పంచాయతీలో పారిశుధ్య విభాగంలో పనిచేస్తూ విధి నిర్వహణలో వడగాల్పు తో శుక్రవారం మరణించిన గుర్రం అప్పన్న కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇద్దరు పిల్లల చదువులకు ప్రభుత్వ సహకారం అందించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ నరేంధీర ప్రసాద్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. అతనికి దహన సంస్కారా ఖర్చులకుప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 132 ప్రకారం 15 వేల రూపాయలు చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధర ప్రసాద్ కు పంచాయతీ యూనియన్ కార్యదర్శి సి హె చ్ అజయ్ కుమార్, సిఐటియు రూరల్ కార్యదర్శి టి. రాజాలు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎక్స్ గ్రేషియో విషయం ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో వాసంశెట్టి శ్రీనివాస్, మేడిశెట్టి శ్రీనివాస్, దడాల ఆదర్శ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట

# అర్జీదరులకు న్యాయమైన పరిష్కారం చూపాలి : కలెక్టర్

**అమలాపురం( మనసులోమాట) మే 25:**

ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టీ సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదే శించారు. సోమవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి సుమారుగా 250 ఆర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈప్రజల నుండి వచ్చే అర్జీలు, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి, వారికి న్యాయం చేయడమే జిల్లా యంత్రాంగం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొ న్నారు.సమయపాలనతో నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి. నాన్చుడు ధోరణి లేకుండా, నిర్దేశిత కాలపరిమితి లోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నా రు .కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, అవసరమైన చోట అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్య తీవ్రతను బట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో అధికారులు పారదర్శకంగా వ్యవ హరించాలని స్పష్టం చేశారు.



విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దూరప్రాంతాలనుండి ఎన్నో ఆశలతో ప్రజలు తమ సమస్య లను అధికారుల దృష్టికి తీసుకు వస్తారని వారి నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి ఒక్క అధి కారి బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకం గాని ర్వహిస్తున్న ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యే కంగా దృష్టిసారించా లని, ప్రతి సమస్యకు నాణ్యమై న పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి అధికారులతో సమ న్వయం చేసుకుంటూ జిల్లాస్థాయి అధికారులు నిర్దేశ గడువులోగా అర్జీల పరిష్కారానికి కృషిచేయాలని ఆదేశించారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని, అర్జీదారులకు సకాలంలో సమాచారం అందిస్తూ పార దర్శకత పాటించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవహ రించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల ఫిర్యా దులను స్వయంగా పరిశీలించి సకాలంలో తగు పరిష్కార మార్గాలు నూటికి నూరు శాతం సంతృప్తికరంగా అందిం చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధియాదేవి అన్నారు.ప్రజా ఫిర్యాదు లను స్వయంగా శాఖా ధిపతులు పరిశీలించి, ప్రజలకు శాశ్వతమైన పరిష్కారాలు అందిం చాలన్నారు. ప్రజా ఫిర్యాదులు పౌర సేవల కోసం ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పు డు పరిష్కరిం చాలని ఆదేశించారు. పరిష్కరిం చిన ప్రతి ఫిర్యాదులో నాణ్యమైన, శాశ్వతమైన పరిష్కారం అందించాలని అన్నారు. శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి వచ్చిన ప్రతి ఫి ర్యాదును సమన్వయంతో పరిష్కరిం చాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందుతు న్న అర్జీల పరిష్కారంలో హేతుబద్ధత కలిగి ఉండాలని తెలిపారు. అర్జీలను సమగ్రంగా పరిశీ లించి, వాటికి తగిన పరిష్కార మార్గాలను త్వరిత గతిన అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల సమ స్యల పరిష్కా రంలో పారదర్శకత, సమర్థత పాటించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి అర్జీని బాధ్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలప రిమితిలో పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## జి జి హెచ్లో సెక్యూరిటీ గార్డ్స్ జీతాలు పెంపుదలపై

# సూపరింటెండెంట్ స్పందించాలి

**కాకినాడ (మనసులో మాట) మే 25**

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం శ్రీ కార్తికేయ సెక్యూరిటీ గార్డ్ మస్తర్ల కార్యాలయం వద్ద కె.వి రామయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి యూనియన్, గౌరవ అధ్యక్షులు తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో శ్రీ కార్తికేయ సెక్యూరిటీ గార్డ్స్ సర్వీసెస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ వచ్చి జూన్ నెలకి సంవత్సరం కాలం పూర్తి అవుతుందని , ఈ సంవత్సర కాలంలో నిత్యవసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలో విపరీతంగా పెరిగాయని అధిక ధరల ప్రభావం వల్ల మధ్య, దిగువ తరగతి కుటుంబాలు చిన్నాభిన్నమయ్యే పరిస్థితి ఏర్పడిందని మెరుగైన కుటుంబ జీవితాలు కొరకై పెరుగుతున్న అధిక ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని జీతాలు పెంచేందుకు ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరిండెంట్ తక్షణమే స్పందించాలని కాంట్రాక్టర్ తో సంప్రదింపులు చేసి సెక్యూరిటీ గార్డ్ జీతాలు పెంపుదలకు సహకరించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ మొండివైకిరి విడనాడి చాలీచాలని జీతాలతో, అర్ధాకులతో, వృత్తినే దైవంగా భావిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కుటుంబాలను ఆదుకునేందుకు జూన్ మొదటి వారంలో తక్షణమే జీతాలు పెంచాలని, సీనియర్టీ ని అమలు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో మహిళా సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసిన యం. జ్యోతి భవాని



ఇటీవలే గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా శ్రీ కార్తికేయ సెక్యూరిటీ కాంట్రాక్టర్ వారు ఇంచార్జ్ శ్రీనివాస్, ఎస్ ఓ, సి ఎస్ ఓ లు, సూపర్వైజర్లు, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంగం సెక్యూరిటీ గార్డ్స్ సహాయ సహకారాలతో వారి కుటుంబానికి 44వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఆయన అన్నారు

. మార్చి 6వ తేదీన ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్ పై దాడి జరిగిందని, సంఘటన జరిగి మూడు నెలలు పూర్తవుతున్న ఇంకా విచారణ పూర్తికాలేదని, ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని విడనాడి విచారణ పూర్తి చేసి దోస్తులను తక్షణమే అరెస్టు చేయాలని, సెక్యూరిటీ గార్డ్స్ కు న్యాయం చేయాలని, రంగరాయ, ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డ్స్ గా వారి కుటుంబాలను పోషించి పోషించేందుకు అధిక శాతం మహిళలే పని చేస్తున్నారని మహిళలను గౌరవించాలని, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన వారిపై యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్ అనిల్ కుమార్, మధు,జానుబాబు, కాటూరి రాజు, వెంకటేష్, రమణమ్మ, తదితర యూనియన్ ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు





## జలధార జల హారతి' పనులు నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి: కలెక్టర్

**ఏలూరు, మే, 25(మనసులో మాట)**

జిల్లాలో జలధారజలహారతి కార్యక్రమంలో ఇరిగేషన్, డ్వామా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ లో సోమవారం జిల్లాలో జరుగుతున్న జలధారజలహారతి కార్యక్రమంలో చేపట్టిన పనుల ప్రగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ...జిలాల్లో జలధార జలహారతి కార్యక్రమంలో 82. 22 కోట్ల రూపాయలతో 1929 పనులు మంజూరు కాగా, ఇంతవరకు 380 పనులు పూర్తి అయ్యాయని, 821 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రారంభమైన పనులు నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జలధారజలహారతి కార్యక్రమంలో చేపట్టిన పనులు రైతులకు, ప్రజలకు ఉపయోగపడేవిధంగా ఉండాలన్నారు.కురిసిన ప్రతీ వర్షపు నీటిని పరిరక్షించేందుకు జలధారజలహారతి పనులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కాలువలలో డీసిల్టింగ్ పనులను ఇరిగేషన్ శాఖ నిర్దేశించిన ప్రమాణాల మేరకు చేయాలన్నారు.కాలువలు, చెరువులలో డీసిల్టింగ్ అనంతరం ఆ మేరకు నీటినిల్వ సామర్థ్యం పెరగాలన్నారు.జలధార కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కూలీలకు పనిచేసే ప్రదేశంలో త్రాగు నీరు, మజ్జిగ, నీడ ప్రదేశం ఏర్పాటుచేయాలన్నారు.

## అత్యుత్తమ విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యం




**కిర్లంపూడి (మనసులో మాట) మే 25**

అత్యుత్తమ విద్యా బోధన ప్రతిభ గల ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వి జగన్మోహన్ అన్నారు.కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో ఎంఈఓలు టి జోసెఫ్,మక్కా చిన్నారావుల ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఏఎంఓ వి జగన్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ డ్రైవ్లో ఆయన సమక్షంలో ఆరు మంది విద్యార్థులను వీరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు.ఈ సందర్భంగా ఏఎమ్ఓ మాట్లాడుతూ అర్హత గల పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు.ప్రభుత్వం అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం,సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లతోపాటు,ప్రతిభగల ఉపాధ్యాయులు అందించే అత్యుత్తమ విద్యా బోధనతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు టి.జోసెఫ్,మక్కా చిన్నారావు,వీరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దుర్గా ప్రసాద్,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు,పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

మనసులో మాట

## ఐఐటి తిరుపతితో ఏపీ నిట్ అవగాహన ఒప్పందం



- ఒప్పంద పత్రాలపై సంతకాలు

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 25 :**

తాడేపల్లిగూడెం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) ఐఐటి తిరుపతితో సోమవారం అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ) చేసుకుంది. తిరుపతిలోని ఐఐటీలో నిర్వహించిన ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు, ఐఐటి తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ అవగాహన ఒప్పందం పత్రాలపై సంతకాలు చేసారు. ఏపీ నిట్ డీన్ అకడమిక్, ఆచార్యులు, డాక్టర్ ఎన్.జయరామ్, ఐఐటి తిరుపతి డీన్ అకడమిక్ ఆచార్యులు డాక్టర్ రామకృష్ణ సాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ ఏపీ నిట్ విద్యార్థుల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచాలనే ఉద్దేశంతో ఈ అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామని తెలిపారు. నిట్ విద్యా సంస్థలో బీ.టెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఐఐటి తిరుపతిలోని ఇంటిగ్రేటెడ్ పిహెచ్డిలో నేరుగా చేరవచ్చని తెలిపారు. అయితే బీటెక్ తృతీయ సంవత్సరానికి విద్యార్థి 8 సీజీపీఏ (గ్రేడ్ పాయింట్లు) సాధించాల్సి ఉంటుందని చెప్పారు. గేట్ ఎగ్జామ్ రాయకుండా ఎంటెక్ కోర్సులు చేయకుండానే బీటెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు నేరుగా పరిశోధన రంగంలోకి అడుగు పెట్టేందుకు ఈ అవగాహన ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పీహెచ్ డీలో చేరిన విద్యార్థులు నాలుగేళ్లలోనే తమ పరిశోధనను పూర్తిచేసి పిహెచ్డి పట్టాను పొందవచ్చని చెప్పారు. ఏపీ నిట్ ఆచార్యులు, విద్యార్థులు, ఐఐటి తిరుపతి ఆచార్యులు, విద్యార్థులు సంయుక్తంగా కలిసి పనిచేయడానికి, ప్రాజెక్టుల విషయంలో ఒకరికొకరు భాగస్వామ్యం చేసుకునేందుకు, విద్యార్థులు ఒకరి ఆలోచనలను ఒకరు పంచుకునేందుకు ఈ అవగాహన ఒప్పందం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యాపరంగానూ, పరిశోధనల పరంగానూ రెండు విద్యా సంస్థలు సహకారాన్ని అందించుకుంటూ ముందుకెళ్లేందుకు ఈ ఒప్పందం చక్కటి వేదికలా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటి తిరుపతి రిజిస్ట్రార్ తోపాటు పలువురు డీన్లు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బీవీపీ నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

భారత్ వికాస్ పరిషత్ (బీవీపీ) మూడు శాఖలకు సంబంధించిన నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవం రాజమహేంద్రవరం నగరంలో **సోమవారం ఘనంగా నిర్వహించారు.** రాజమహేంద్రవరం నగర శాఖకు అధ్యక్షుడిగా వి సత్యనారాయణ మూర్తి, కార్యదర్శిగా స్వామినాథన్, కోశాధికారిగా నరేష్ ప్రమాణ స్వీకారం చేశారు. గోదావరి శాఖకు అధ్యక్షునిగా రత్నంబ, కార్యదర్శిగా రుకమాబాయ్, **కోశాధికారిగా కేఎస్ గౌరీశంకర్** దొర కార్యవర్గ సభ్యులుగా ప్రమాణం చేశారు. టంగుటూరి ప్రకాశం శాఖకు అధ్యక్షునిగా పీ శ్రీనివాసులురెడ్డి, **కార్యదర్శిగా ఎస్ గణేష్,** కోశాధికారిగా బీవీ రమణలచే ధూళిపాళ్ల పురుషోత్తమ శాస్త్రి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బీ అనూరాధ, పీవీఎస్ నారాయణ, టీ సాయి కృష్ణ, కొట్టే శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

# జిల్లా చేపలు, రొయ్యలు సాగు రైతులు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తాం.

**జిల్లా స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను అధికారులతో సమీక్షించి పరిష్కారంకు కృషిచేస్తాం**





**ఏలూరు/కైకలూరు, మే 25(మనసులో మాట)**

కైకలూరు తహశీల్దారు చాంబర్లో సోమవారం సంబంధిత శాఖలు అధికారులు, చేపలు, రొయ్యలు సాగు రైతులతో జిల్లా కలెక్టరు

జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రొయ్యలు, చేపలు సాగు చేస్తూ ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టరుకు రైతులు వివరించారు. చెరువులకు సరిపడా విద్యుత్తు సరఫరా లేకపోవడం, విద్యుత్తు సబ్సిడీని ఇవ్వాలని, మేత ధరలు అధికంగా పెరగడం వ్యాధులు ప్రభావంతో దిగుబడులు తగ్గిపోవడం, నీటి కాలుష్యం వంటి సమస్యలు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు తెలిపారు. యుద్ధప్రభావం వలన ప్రతి వస్తువు ధరలు విపరీతంగా పెరిగాయని, మేము సాగుచేసిన పంటలు ధరలు విపరీతంగా తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి తగిన సబ్సిడీలు, నాణ్యమైన మేత అందుబాటులోకి తీసుకురావడం, విద్యుత్తును సరఫరాను మెరుగుపరచడం, చెరువుల ప్రాంతాల్లో నీటి నాణ్యతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టరును కోరారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు చేప పిల్లలను ఎగుమతి చేస్తూ కైకలూరు మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. జూన్ జూలై మాసాల్లో నీటి కొరత లేకుండా చూడాలని కోరారు. అలాగే రొయ్యలు, చేపలు సాగుకు సంబంధించి బ్యాంకు రుణాలుపై సడలింపులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు సమస్యలను సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మిగిలిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషిచేస్తానని జిల్లా కలెక్టరు భరోసానిచ్చారు.

జిల్లాలో 17 మండలాల్లో 210 పనులకు ఆపరేషన్ & మెయింటెన్స్ రూ 11.62 కోట్లతో కాలువలు వదిలేలోపు పనులు పూర్తిచెయ్యాలి: జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

స్థానిక తహశీల్దారు ఛాంబర్లో మత్స్య శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, డ్వామా తదితర శాఖలతో జిల్లా కలెక్టరు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 17 మండలాల్లో 210 పనులకు ఆపరేషన్ & మెయింటెన్స్ క్రింద రూ 11.62 కోట్లు నిధులతో కాలువల్లో తూడు, గుర్రపు డెక్కను, కాలువలు పూడికలు, డ్రైనేజీ పూడికలు, అవుట్ పాల్ స్లూయిజ్ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని అన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి కాలువలు వదిలేలోపు పూర్తిచెయ్యాలని ఆదేశించారు. కైకలూరు నియోజకవర్గంలో ఆపరేషన్ & మెయింటెన్స్ రూ 3.50 కోట్లు నిధులతో పనులను ప్రణాళిక బద్ధంగా రైతులు మనోభావాలు అనుగుణంగా కాలువలు వదిలేలోపు పూర్తి చెయ్యాలని అన్నారు. శాఖలు వారీగా సమీక్షించి వారి పనులను సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.

# నియోజకవర్గంలో ఎక్కడా డాక్టర్ విద్యుత్ సమస్యలు రాకూడదు.

- అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే గిడ్డి

**అమలాపురం (మనసులో మాట), మే 25:**



నియోజకవర్గంలో ఏవిధమైన విద్యుత్ సమస్యలు రాకుండా ప్రతి మండల ఏఈలు, లైన్ మెన్లు పనిచేయాలని ఎక్కడైనా సమస్యలు ఉన్నయని సమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ విద్యుత్ అధికారులను హెచ్చరించారు. సోమవారం పి. గన్నవరం మండలంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొని మాట్లడారు. నియోజకవర్గంలోని నలుగురు ఏఈలు, డీఈ ఏడీలతో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యుత్ సమస్యలను లిఖిత పూర్వకంగా అధికారులకు దృష్టి కి తీసుకొచ్చారు. దీనిపై విద్యుత్ అధికారులు మాట్లాడుతూ సమస్యలపై త్వరలోనే చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న హై వోల్టేజ్ లో వోల్టేజ్ సమస్యలకు తావులేకుండా పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అదేవిధంగా ఎక్కడైతే ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమై ఉన్నాయో వాటిని గుర్తించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే తెలపగా దీనిపై విద్యుత్ శాఖ అధికారులు స్పందిస్తూ ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురికావొద్దు. రామవరం పీహెచ్సీ డాక్టర్ మీనాక్షి దేవి

**అనపర్తి, (మనసులో మాట) మే 25:**

వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నాయని అధిక ఉష్ణోగ్రతలో బయట తిరిగితే వడదెబ్బకు గురవడంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామవరం పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ మీనాక్షి దేవి అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు పగటిపూట బయటకు రాకుండా ఉండాలని సూచించారు. పిల్లలు గర్భిణీలు వృద్ధులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధతో ఉండాలన్నారు. వడదెబ్బకు గురైతే వెంటనే చల్లని నీడ ప్రదేశానికి తరలించాలని శరీర ఉష్ణోగ్రత తగ్గించడానికి తడివస్త్రంతో పలుమార్లు తు డవాలన్నారు. రానున్న ఐదు రోజుల్లో వడగాల్పులు తీవ్రంగా ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య సూపర్వైజర్స్ అన్నారు. పలు మెయిన్ రోడ్లలోనూ ప్రజలు తిరిగే ముఖ్య కూడళ్ల లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు ఎంతో అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.



## తప్పిపోయిన పిల్లల దినోత్సవం
### తణుకు పురుషుల శాఖ గ్రంథాలయంలో



**తణుకు (మనసులో మాట), మే 25:** పిల్లలు ఆనందదాయకమైన బాల్యాన్ని అనుభవించకుండా వారి బాల్యాన్ని కొంతమంది దుర్మార్గులు చిదిమివేస్తున్నారనీ, అటువంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిలాల సరళాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పురుషుల శాఖా గ్రంథాలయంలో సోమవారం ఉదయం జరిగిన తప్పిపోయిన పిల్లల దినోత్సవం ఘనంగా జరిగింది. సభకు వావిలాల సరళాదేవి అధ్యక్షత వహించారు.

సభలో న్యాయ విజ్ఞాన వేదిక తరపున ప్రముఖ న్యాయవాదులు కౌరు వెంకటేశ్వర్లు, కామన మునిస్వామి బాలల హక్కులు, చట్టాలు గురించి వివరించారు.

సభలో పాల్గొన్న తణుకు లేబర్ ఆఫీసర్ బి.లక్ష్మణ కుమార్ మాట్లాడుతూ, పద్నాలుగు సంవత్సరాల లోపు పిల్లలందరూ చదువుకోవాలనీ, వారిని తల్లిదండ్రులు, సంరక్షకులు పనిలో పెట్టరాదని చెప్పారు. అలా ఎవరైనా చేస్తే, వారు శిక్షార్హులని ఆయన వివరించారు.

తొలుత సభకు పురుషుల శాఖా గ్రంథాలయాధికారి గుత్తికొండ కృష్ణారావు స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో తణుకు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, పాలంగి సొసైటీ అధ్యక్షుడు కాకర్ల నర్సన్న (నాని) సభా వేదికను అలంకరించారు.

ఈ సమావేశంలో రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు, కోట రామ ప్రసాద్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యురాలు మునుకుట్ల ఉమా జ్యోతి, ప్రముఖ గాయకులు ఆకుమర్తి రాజు, వర్ధమాన గాయకులు ఈ.ఎస్. నారాయణ, యం.శ్రీనివాస్, ఎస్.దొరబాబు, గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ రాగాల పృథ్వీ నారాయణ, పాఠకులు, బాలబాలికలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారంలో అధికార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ఏలూరు, మే. 25(మనసులో మాట)** ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ హాలులో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టరు అభిషేక్ గౌడ నిర్వహించారు. జాయింట్ కలెక్టరుతో పాటు ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటిలు అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. సోమవారం పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో 274 అర్జీలు అందాయని, అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటానని జేసీ హెచ్చరించారు.ప్రజల నుండి అందిన అర్జీలకు సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించాలని జెసి ఆదేశించారు.

# ఇష్టానుసారం చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలి





**ఏలూరు/కైకలూరు, మే 25(మనసులో మాట)** కైకలూరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా సోమవారం బైపాస్ రోడ్డు గంగానమ్మ గుడివద్ద రోడ్లమీద చెత్త ఉండడం చూసి వెంటనే కారుదిగి ఇంటింటికి వెళ్ళి రోడ్లమీద చెత్తఎవ్వరూ వేశారని, ఇలా వెయ్యడం వలన పరిసరాలు పరిశుభ్రత లేకపోతే మనకు అంటు రోగాలు వస్తాయని జిల్లా కలెక్టరు హితవు పలికారు. నిర్ణీత దూరంలో చెత్త డస్ట్ బిన్లు ఏర్పాట్లు చెయ్యాలని అధికారులకు ఆదేశాలు, తడి,పొడి చెత్తను వేరువేరుగా ఇవ్వాలని ప్రజలకు జిల్లా కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రోడ్డులు మీద, దుకాణాలు వద్ద ఇష్టానుసారంగా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పారవేయడం వలన పరిసరాలు కాలుష్యానికి గురై ప్రజలు ఆరోగ్యంపై తీవ్రప్రభావం పడుతుందని అన్నారు. ఇంటివద్ద, దుకాణాలలో ఏర్పడే చెత్తను ఒకేచోట సేకరించి, గ్రామ పంచాయతీ సిబ్బందికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్లపై మరియు ఇంటి బయట చెత్తవేయడం వలన ఈగలు, దోమలు పెరిగి దుర్వాసన వ్యాపిస్తుందని, తద్వారా ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పట్టణ, గ్రామ పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి కుటుంబ, ప్రతి వ్యాపారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే మొదటి తప్పుగా వారికి నచ్చజెప్పి అవగాహన కల్పించాలని అన్నారు. రెండవసారి పునరావతం అయితే అపరాధ రుసుములు విధించాలని అన్నారు. ప్రజా ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు.

## 62 వ రోజు కొనసాగిన జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ రిలే నిరాహారదీక్ష



**కాకినాడ (మనసులో మాట) మే 25** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని తదితర డిమాండ్ లతో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నికి 62 వ రోజుకి చేరుకున్నాయి. ఆర్ ఎం సి సెక్యూరిటీ గార్డ్స్ క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద గత మార్చి 25వ తేది న ప్రారంభించిన రిలే నిరాహారదీక్ష 62 వ రోజైన సోమవారం కూడా కొనసాగించారు.

సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాల అమలులో అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ పై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిజిహెచ్ అధికారులు ఇప్పటి వరకు కార్తికేయ సంస్థకు 14 నోటీసులు జారీ చేసిన ఒక్క నోటీసు కూడా సమాధానం చెప్పకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం పిఎఫ్ , ఈ.ఎస్.ఐ కాకుండా సెక్యూరిటీ గార్డ్స్ కి నెలకు 13,960 రూపాయలు జీతం అందాల్సి ఉండగా కేవలం 12,099 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. చట్ట ప్రకారం అమలు చేయాల్సిన క్యాజువల్ లీవులు అమలు చేయడం లేదన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ పే స్లిప్ అడిగినా ఇవ్వడం లేదన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పిజిఆర్ఎస్ లో కలెక్టర్ హరీంధర ప్రసాద్ ని సిఐటియు నాయకులు పలివెల వీరబాబు, మలక వెంకట రమణ, మేడి శెట్టి వెంకటరమణ లు కలిసి సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు మరోసారి విన్నవించగా, అక్కడే ఉన్న లేబర్ అధికారులను పిలిచి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం డిసిఎల్ ఎన్. బుల్లి రాణి సమక్షంలో జరిగిన జాయింట్ మీటింగ్ కి జిజిహెచ్ తరపున వై. వీరబాబు, కార్తికేయ సెక్యూరిటీ యాజమాన్యం తరపున నాగేశ్వరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డి సి ఎల్ బుల్లి రాణి మాట్లాడుతూ కార్మిక చట్టాలను అమలు చేయాలని ఆదేశించి తదుపరి వాయిదా మే 29కి వేశారు. సి.ఐ.టి.యు నాయకులతో పాటు 62 వ రోజు దీక్షల్లో కూర్చున్న సెక్యూరిటీ గార్డ్స్ లంకె ధర్మ, కె. భాగ్యలక్ష్మి, శేరు దుర్గ, పోతుల దేవి, ఎస్ . శివ గంగ తదితరులు డిసిఎల్ జాయింట్ మీటింగ్ కి హాజరయ్యారు.

# ఆదర్శ నగర్ పార్క్ లో చల్లటి మజ్జిగ పంపిణీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:** భారత్ వికాస్ పరిషత్ (బీవీపీ) టంగుటూరి ప్రకాశం శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమన్వయ కర్త కొట్టే శ్రీనివాస రావు తన తల్లిదండ్రులు దివంగత కొట్టే వెంకటేశ్వర్లు, వెంకటనరసమ్మ దంపతుల జ్ఞాపకార్థం స్థానిక బాలాజీపేట ఆదర్శనగర్ పార్క్ లో చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ నగర్ వాకర్స్ అసోసియేషన్, ఆదర్శ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, బీవీపీ సభ్యులు సుమారు 500 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీవీపీ టంగుటూరి ప్రకాశం శాఖ అధ్యక్షుడు పీ శ్రీనివాసులు రెడ్డి, కార్యదర్శి ఎస్ గణేష్ దంపతులు, జిల్లా సమన్వయ కర్త కొట్టే శ్రీనివాస రావు దంపతులు, ఉన్ని కృష్ణ, బీవీపీ సభ్యులు శంకర్రావు, జేటీ రావు, శివ కుమార్, బీసీఎస్ రావు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కొండలరావు, గణేష్, సభ్యులు పాల్గొన్నారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# అభివృద్ధి పనులకు సంబంధించిన డిప్యూటీ సీఎంకు వినతి పత్రాలు అందజేసిన ఎమ్మెల్సీ సోము

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**



గోదావరి ప్రాంత అభివృద్ధి, ముఖ్యంగా రాబోయే గోదావరి మహా పుష్కరం-2027 నేపథ్యంలో అవసరమైన మౌలిక సదుపాయాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులను ఆహ్వానించే ప్రాంతాలని, ఈ నేపథ్యంలో ప్రత్యేక ప్రణాళికలు, విస్తృత నిధుల అవసరం ఉందని వివరించారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన పూర్వోదయ, సాస్కీ, ఉపాధి హామీ పథకం, వీబీజీరామ్, తిరుమల తిరుపతి దేవస్థానం వంటి వనరుల ద్వారా గరిష్ఠంగా నిధులు కేటాయించాలని కోరారు. గోదావరి పరీవాహక ప్రాంతం భౌగోళికంగా తక్కువ ఎత్తులో ఉండటం, వరదల ప్రభావం, భారీ వర్షాలు, పుష్కరాల సమయంలో ఏర్పడే భారీ జనసందోహం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రహదారులు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థలు, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పుష్కరాల సమయంలో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. అలాగే ఈ ప్రాంతంలో తరచుగా ఎదురయ్యే మౌలిక వసతుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ వినతి పత్రాన్ని స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గోదావరి ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రాముఖ్యమైన అంశాలు పొందుపరిచిన ఈ ప్రతిపాదనపై సంబంధిత శాఖలతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కాకినాడ ఎస్.ఆర్.ఎం.టి ఫంక్షన్ హాలులో చేనేత వస్త్ర ప్రదర్శన

- **అమ్మకాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**
- **ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్**

**కాకినాడ (మనసులో మాట) మే 25**





చేనేత కళకు పూర్వ వైభవం తెచ్చేలా కాకినాడలో ఈ నెల 25 వ తేది నుంచి జూన్ 1 వ తేది వరకు భారీ వస్త్ర ప్రదర్శన అమ్మకాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. ఎస్. హరేంధిర ప్రసాద్ సోమవారం తెలిపారు . ఆంధ్ర ప్రదేశ్ చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకాలను కాకినాడ ఎస్.ఆర్.ఎం.టీ ఫంక్షన్ హాలులో జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ చేనేత, జౌళి శాఖ అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి చేనేత, పట్టు వస్త్రాలను పరిశీలించారు. రాష్ట్రం లోని వివిధ ప్రదేశం నుంచి వివిధ ప్రసిద్ధ ప్రాంతాలతో పాటు , తెలంగాణ, బీహార్, జమ్మూ కాశ్మీర్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి వచ్చిన చేనేత సహకార సంఘాల ఉత్పత్తులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసు కున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ నేతన్నల నైపుణ్యానికి ఒక ప్రత్యేక వేదిక కల్పించడంతో పాటు ఈ వేసవి సీజన్ లో చేనేత వస్త్రాలను ప్రజలకు అందుబాటు లో ఉంచాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కాకినాడ ఎస్.ఆర్.ఎం. టి ఫంక్షన్ హాల్ లో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలను నిర్వహించడం జరుగుతుందన్నారు . ప్రజలు చేనేత ఉత్పత్తులను ఆదరించడం ద్వారా నేత కార్మిక కుటుంబాలకు ఆర్థికంగా చేయూత నిచ్చిన వారవుతారని జిల్లా కలెక్టర్ అన్నారు. కమిషనర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్ వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ వస్త్ర ప్రదర్శన అమ్మకాలు మే 25 వ తేది నుంచి జూన్ 1 వ తేది వరకు ఎనిమిది రోజులు పాటు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందన్నారు . ఈ ప్రదర్శనలో ప్రఖ్యాతిగాంచిన వివిధ జిల్లాల చేనేత పట్టు వస్త్రాలతో పాటు కాటన్, మెర్సిడైజేడ్, టై, డై, పట్టు చీరలు, సీకో చీరలు, మాధవరం, వెంకటగిరి, బందరు జరీ చీరలు, మంగళగిరి డ్రెస్ మెటీరియల్స్, ఉప్పాడ జందాని చీరలు షట్టింగ్స్, కలంకారి వస్త్రాలు, పొందూరు ఖద్దరు, పెద్దాపురం సిల్క్ షర్టింగ్స్, ప్రఖ్యాతిగాంచిన బెడ్ షీట్స్, ఇంకా పేరు ప్రఖ్యాతలు పొందిన ఆకర్షణమైన వస్త్ర ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వస్త్ర ప్రదర్శనకు రాష్ట్రం లోని వివిధ జిల్లాలతో పాటు తెలంగాణ, బీహార్, జమ్మూ కాశ్మీర్, వెస్ట్ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి చేనేత సహకార సంఘాలు కు చెందిన 80 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే చేనేత రంగానికి చేయూత నిచ్చే విధంగా ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం మారుతున్న ఫ్యాషన్ ధోరణులకు అనుగుణంగా చేనేత రంగంలోనూ నూతన డిజైన్లు, ఆకర్షణీయ మైన వస్త్రాలు అందుబాటులోకి వస్తున్నాయని, చేనేత వస్త్రాల వినియోగం ఆరోగ్యపరంగానూ మేలు చేస్తాయని ఆయన చెప్పారు. చేనేత వస్త్రాలు వినియోగించడం ద్వారా గ్రామీణ నేత కార్మికుల జీవనోపాధి పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా చేనేత సహకార సంఘాలు పాల్గొనడం విశేషమని, ఒకేచోట వివిధ రకాల చేనేత, పట్టు వస్త్రాలు లభించడం ప్రజలకు మంచి అవకాశమని వేసవి సీజన్ కు ఉపయోగపడేలా నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితమని, కాకినాడ, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరైన చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి కె.పెద్దిరాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గ్రామాల అభివృద్ధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయం

- **జన భగీధరి అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**
- **200 మంది గ్రామీణ ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ**

**ఎటపాక ( మనసులో మాట), మే 25:**

ఏజెన్సీలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ఆరోగ్య సంరక్షణ , విద్య , ఆర్థిక చేయూత , జీవనోపాధి రంగాలలో ప్రజలకు సేవలను అందించడంలో ఉన్న ఇబ్బందులను గుర్తించి తొలగించడమే జన భాగీదారీ అభియాన్ అవగాహన కార్యక్రమం యొక్క లక్ష్యమని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన భాగీదారీ అభియాన్ కార్యక్రమాన్ని ఎటపాక మండల పరిధిలోని మురుమూరు గ్రామంలో సోమవారం నాడు మండల అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లోని జనాభాకు సైతం అవసరమైన ప్రభుత్వ సేవలు , ప్రయోజనాలు , ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయమని తెలిపారు. ఈ సేవలలో భాగంగా ఆధార్ కార్డు , రేషన్ కార్డు , కుల , జనన , మరణ ధ్రువీకరణ పత్రాలు అందేలా చూడటం , ప్రభుత్వ ప్రయోజనాలు ఎలాంటి ఆలస్యం లేదా అడ్డంకులు లేకుండా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం ద్వారా గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మరుమూరు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, హైస్కూల్ చైర్మన్ కొత్తపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో 200 మంది ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. జన బాగీదరి కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యదర్శి పద్మావతి , పంచాయతీ కార్యదర్శి సునీల్ , ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ , ఏఎన్ఎంలు , అంగన్వాడి సిబ్బంది , ఆశా కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురికావొద్దు

- **పీహెచ్సీ డాక్టర్ మీనాక్షి దేవి**

**అనపర్తి, ( మనసులో మాట)మే 25:**

వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నాయని అధిక ఉష్ణోగ్రతలో బయట తిరిగితే వడదెబ్బకు గురవడంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామవరం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ మీనాక్షి దేవి అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు పగటిపూట బయటకు రాకుండా ఉండాలని సూచించారు. పిల్లలు గర్భిణీలు వృద్ధులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఉండాలన్నారు. వడదెబ్బకు గురైతే వెంటనే చల్లని నీడ ప్రదేశానికి తరలించాలని శరీర ఉష్ణోగ్రత తగ్గించడానికి తడివస్త్రంతో పలుమార్లు తు డవాలన్నారు. రానున్న ఐదు రోజుల్లో వడగాల్పులు తీవ్రంగా ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య సూపర్వైజర్స్ అన్నారు. పలు మెయిన్ రోడ్లలోనూ ప్రజలు తిరిగే ముఖ్య కూడళ్ల లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు ఎంతో అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## జలధార జలహారతి పనులు వేగవంతం చేయాలి



- **జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.**

**కాకినాడ (మనసులో మాట) మే 25**

జలధార జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ డ్వామా, ఇరిగేషన్ అధికారులతో కలిసి అన్ని మండలాల ఎంపీడీవోలు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా జలధార జలహారతి కింద గుర్తించిన పనులు, గ్రౌండింగ్, పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు. జలధార జలహారతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమంలో 2061 గుర్తించడం జరిగిందని ఇందులో 1837 పనులను మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిలో ఉపాధి హామీ పథకం కింద 1632 పనులు, ఇరిగేషన్ కింద 201పనులు ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 533 చెరువులకు మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ చెరువులకు అనుసంధానం గా ఉన్న కాలువులకు పూడిక తీత, ఫిడర్ల మరమత్తులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మిషన్ల ద్వారా పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి ఎంపీడీవో రెండు చేరువువను ప్రత్యేకంగా తిసుకొని అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమయం తక్కువగా ఉన్నందున జిల్లాలో జలధార జలహారతి కింద చేపట్టిన పనులను వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు అధికారులు సమిష్టిగా, సమన్వయంతో పనిచేయాలి జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డ్వామా పీడీ ఎస్ మధుసూదన్, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వేసవిలో దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

- **సీఐ జి శ్రీనివాస్**
- *** జూదం ఆడితే కఠిన చర్యలు - గొల్లప్రోలులో పోలీసుల అవగాహన సదస్సు**

**పిఠాపురం, (మనసులో మాట) మే 25:**

పిఠాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గొల్లప్రోలు గ్రామ ప్రజలతో సోమవారం ఒక ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్, సబ్ ఇన్‌స్పెక్టర్ బి రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలు రాత్రి వేళల్లో ఇళ్ల తలుపులు తెరిచి బయట నిద్రించడం వల్ల చోరీలు, ఆస్తి సంబంధిత నేరాలు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఇళ్లకు తాళాలు వేసుకుని, తగిన భద్రతా చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే గొల్లప్రోలు గ్రామంలో జూదం నిర్వహణను పూర్తిగా అరికట్టడానికి పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని స్పష్టం చేశారు. ఎక్కడైనా జూదం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు, యువత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 27,28, న మురమళ్ళ కే.కే.పాలెంలో మహానాడు విజయవంతం చేయండి.

- **మండల టిడిపి అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు..**

**ఐ.పోలవరం,, ( మనసులో మాట) మే25:**



తెలుగుదేశం పార్టీ పసుపు పండగను ఈ నెల 27 మురమళ్ళ క్లస్టర్ లోనూ 28 కేసనకురుపాలెం క్లస్టర్లోనూ రెండు రోజులపాటు జరుగు తెలుగుదేశం మహానాడును విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు పిలుపునిచ్చారు. సోమవారం ఐ. పోలవరంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలోఆయన ప్రసంగించారు. మహానాడు కార్యక్రమాన్ని రెండు రోజులపాటు ప్రత్యక్ష ప్రసారాన్ని కార్యకర్తలు నాయకులు వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన తెలిపారు. మహానాడు రెండు రోజులు పాటు జరిగే కార్యక్రమం నిమిత్తం విజయవంతం చేయడం కోసం పార్టీ శ్రేణులతో ఆయన చర్చించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, కార్య నిర్వాహక కార్యదర్శి లోకేష్ పిలుపుమేరకు క్లస్టర్లో మహానాడు కార్యక్రమాన్ని హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించాలని ఆదేశించారు అన్నారు.

ఈ కార్యక్రమం లో మహానాడు కార్యక్రమ ఏర్పాట్లు తదితర విషయాలపై కులంకషంగా చర్చించి క్లస్టర్జ 6 పరిధిలో మహానాడు కార్యక్రమం మురమళ్ళ లో గల శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి ఆర్య వైశ్య కల్యాణ మండపనందు నిర్వహించేల క్లస్టర్ 7కు సంబంధిచి కేశనకుర్రు నీటి సంఘంఅధ్యక్షులు చిలువురి సుబ్బరాజు కొబ్బరి తోట సముదాయం ప్రాంగణంలో ఏర్పాటు చేసేలా నిర్ణయించారు. కేసనకుర్రు క్లస్టర్ టిడిపి ఇన్చార్జిగా ఎంపీటీసీ వనచర్ల వెంకటేశ్వరరావు నేతృత్వంలో ప్రతి క్లస్టర్జ పరిధిలో ఉన్న మండల, గ్రామ కమిటీ లు , అనుబంధ కమిటీ లు, నాయకులు , కార్యకర్తలు ఈ రెండు రోజుల కార్యక్రమానికి విధిగ హాజరై విజయవంతం చెయ్యాలని కోరటం జరిగింది .

ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద మాట్లాడుతూ మహానాడు ను టిడిపి శ్రేణులు విజయవంతం చేయడం వల్ల రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి మరోసారి విజయకేతనం ఎగరవేయడానికి నాంది కావాలన్నారు. మండల టిడిపి మాజీ అధ్యక్షులురాయపురెడ్డి నీలకటేశ్వర్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి మహానాడు అన్న ఎన్టీఆర్ నాటి నుండి నేటి చంద్రబాబు, లోకేష్ వరకు పసుపు పండగ లాంటిది అన్నారు. కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపి యువతకు మహిళలకు ప్రాధాన్యతనిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం జరుగుతుందని ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కాకర్లపూడి రాజేష్ అన్నారు. స్త్రీ శక్తి దీంతో మహానాడు నిర్వహించాలని పార్టీ అధిష్టానం సూచించింది అన్నారు. చిలువురి సుబ్బరాజు , టీల్లకుప్ప సొసైటీ అధ్యక్షులుకడియం వెంకటేశ్వర రావు , నీటి సంఘం అధ్యక్షులు రాయపురెడ్డి స్వామి నాయుడు , పెనుమత్స శరత్, బొంతు శ్రీరాములు, ముదునూరి వాసు రాజు, సాగి వాసు రాజు , కస్టర్ 7 ఇంచార్జి లు సాగిరాజు సూరిబాబు రాజు , క్లస్టర్ 7 ఇంచార్జి వనచర్ల వెంకటేశ్వర రావు , క్లస్టర్ కో ఇంచార్జ్, జీ. వేమవరం సొసైటీ అధ్యక్షులు పెంట రవి ప్రసాద్, నంబూరి సీతారామరాజు లు, గ్రామ కమిటీ ల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు సీఐ,ఎస్సై. స్పెషల్ డ్రైవ్.

**ఐ. పోలవరం,(మనసులో మాట )మే 25:**





రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలపై వెళ్లే వాహనదారులుకు రోడ్డు భద్రతపై పోలీసులు సూచించిన విధంగా తగు జాగ్రత్తలు ప్రజలు, వాహనదారులు పాటిస్తే ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగవని సీఐ. మోహన్ కుమార్,ఎస్సై ఎం.వి.వి రవీంద్రబాబు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలను ఆయన తూ.చా తప్పకుండా పాటించారు.ఆదివారం పాత ఇంజరం.... ఎదుర్లంక పోలీసు స్టేషన్ల పరిధిలో 216 జాతీయ రహదారిపై రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఆయన వాహనదారులతో కలిసి నిర్వ హించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా సూపరింటెండ్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా ఆదేశాల మేరకు రోడ్డు భద్రత సేఫ్టీ పై ప్రత్యేక అవగాహన ప్రజలకు కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణచడంలో జిల్లాకే ఐ.పోలవరం మండలం ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఎస్సై రవీంద్రబాబు నిర్విరామ కృషి చేస్తున్నారు. ఆయన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ప్రారంభంలోనే రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలు, విద్యావంతులైన యువత, మహిళలు విద్యార్థులతో కలిసి ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. అమలాపురం డి.ఎస్.పి సూచనలతో

ఇటీవల జిల్లాలో తరచూ రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న దృశ్య ముఖ్యంగా ద్విచక్రవాహనదారుల మృతుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ఐ. పోలవరం ఎస్సై రవీంద్రబాబు, పోలీసులు ఈఅవగాహన కార్యక్రమాన్ని ప్రత్యేకంగా చేపట్టారు.

ఈ సందర్భంగా ముమ్మిడివరం సి.ఐ మోహన్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం ద్వారా ప్రమాద సమయంలో ప్రాణాపాయం నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కుటుంబాలను విషాదంలోకి నెట్టేస్తోందని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీ.ఐ మోహన్ కుమార్ కోరారు.కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. రోడ్లపై వేగంగా ప్రయాణించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్సై రవీంద్రబాబు సూచించారు.

వాహనదారులు తమ కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో అందరినీ కదిలించిన ఘటన ఒక చిన్నారి చేసిన విజ్ఞప్తి. తన తండ్రి కోసం స్వయంగా హెల్మెట్ కొనుగోలు చేసిన ఆ చిన్నారి, “నాన్నా... మా కుటుంబం మొత్తం మీ మీద ఆధారపడి ఉంది. మీరు క్షేమంగా ఉండాలి. బయటకు వెళ్లిన ప్రతీసారి తప్పకుండా హెల్మెట్ పెట్టుకోండి” అంటూ ప్రాధేయపడింది.

చిన్నారి మాటలు అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేశాయి. కుటుంబ సభ్యుల ప్రేమ, ఆందోళన ప్రతి వాహనదారుడికి ఒక సందేశంగా నిలిచింది.

అలాగే మరో కుటుంబానికి చెందిన తల్లి తన కుమార్తెకు స్వయంగా హెల్మెట్ కొనుగోలు చేసి అందజేసింది. కుమార్తె సురక్షిత ప్రయాణమే తనకు ముఖ్యమని పేర్కొంటూ, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై శ్రద్ధ వహించాలని సూచించింది. ఈ ఘటన అక్కడున్న వారందరికీ ఆదర్శంగా నిలిచింది.

పోలీసులు హెల్మెట్ ధరించిన వాహనదారులను అభినందించడంతో పాటు, హెల్మెట్ లేకుండా వచ్చిన వారికి అవగాహన కల్పించి వెంటనే హెల్మెట్ వినియోగించాలని సూచించారు. “జరిమానా భయంతో కాదు... ప్రాణాల భద్రత కోసం హెల్మెట్ ధరించాలి” అని సి.ఐ మోహన్ కుమార్ స్పష్టం చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి వరకు 216 జాతీయ రహదారిపై ఎదురులంక బాలయోగి ఈ వతల వైపు ఎస్ఐసిఐ లు పోలీస్ సిబ్బందితో కలిసి ప్రజలతో మమేకమై వాహనదారులకు మోటార్ సైకిల్ పై ప్రయాణాల్లో ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ల ఆవశ్యకత గురించి సవివరంగా వివరించారు.

# కాకినాడ జిల్లాలో మత్స్య ఉత్పాదకత పెంపునకు పక్కా ప్రణాళిక

- **జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్**

**కాకినాడ (మనసులో మాట) మే 25**






కాకినాడ జిల్లాలోని 730 ప్రభుత్వ జలాశయాలను గరిష్టంగా వినియోగించుకుని, 202627 ఆర్థిక సంవత్సరం మత్స్య ఉత్పాదనలో 20 శాతం అదనపు వృద్ధి సాధించడమే లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా చేపల ఉత్పత్తిని 63.65 ఎల్ ఎం టీ నుండి 75.82 ఎల్ ఎం టీ కి పెంచాలని ప్రభుత్వం నిర్దేశించిందని పేర్కొన్నారు. మత్స్యకారులు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బీపీఎల్ ) కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచి, 2028 29 నాటికి వారి వార్షిక తలసరి ఆదాయాన్ని ₹ 4.50 లక్షల రూపాయలకు చేర్చడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ధ్యేయమన్నారు.

జిల్లాలో మొత్తం 5,484 హెక్టార్ల నీటి విస్తీర్ణ వైశాల్యం (ఈడబ్ల్యూఎస్ ఏ ) కలిగిన జలాశయాలలో ఈ సీజన్లో కోటి 10 లక్షల చేప పిల్లలు అవసరమని కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుతమున్న 20 లక్షల అంతర్గత ఉత్పత్తి పోను, మిగిలిన 90 లక్షల అవసరాన్ని సకాలంలో భర్తీ చేయాలని అధికారులకు సూచించారు. నీటి నిల్వ సామర్థ్యాన్నిబట్టి శాస్త్రీయ పద్ధతిలో శాశ్వత జలాశయాలలో కామన్ కార్ప్, గ్రాస్ కార్ప్, దీర్ఘకాలిక చెరువులలో కొర్రమీను; స్వల్పకాలిక చెరువులలో ఇండియన్ మేజర్ కార్ప్ మంచి నీటి రొయ్యల పెంపకాన్ని ప్రోత్సహించాలని సూచించారు.

ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మూడు ప్రత్యేక కమిటీలను (సీడ్ ప్రొడక్షన్, సీడ్ స్టాకింగ్, పోస్ట్‌స్టాకింగ్ కమిటీలు) ఏర్పాటు చేశామని, ఇవి చేప పిల్లల సేకరణ నుండి దిగుబడి, ఆదాయ వృద్ధి అంచనా వరకు నిరంతరం పర్యవేక్షిస్తాయని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లాలో 4 ఆధునిక ఎఫ్ ఆర్ పి పోర్టబుల్ హ్యాచరీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. చేపల పెంపకం సీజన్ ఆధారితమైనందున సెర్ప్, డీఆర్డీఏ, మెప్మా, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాలు, మత్స్యకార సొసైటీలను భాగస్వామ్యం చేస్తూ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖాధికారి కె. కృష్ణారావు, అప్కాబ్ వైస్ చైర్మన్ బలసాడి రంగారావు, డ్వామా పిడి, ఎస్ మధుసూదన్, డిఆర్డిఏ పిపిడి జిలాని, ఇరిగేషన్ ఈఈ ఏలేరు శేష గిరిరావు, కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లిబాబు, పెద్దాపురం ఆర్డిఓ ఎన్. శ్రీధర్ పాల్గొన్నారు

# కాలుష్య రహిత పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తా




- **ఎమ్మెల్యే నల్లమిల్లి**

**అనపర్తి (మనసులో మాట), మే 25:**

అనపర్తి నియోజకవర్గ పరిధిలో గల బిక్కవోలు మండలం బలభద్రపురంలో రూ.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న "ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్"కు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్లు ఎం సత్యనారాయణ, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 36 నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లకు శంకుస్థాపనలు జరుగుతుండగా, అందులో అనపర్తి నియోజకవర్గం ఒకటన్నారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ అనేది చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఒకే బహుళ అంతస్తుల భవనంలో తమ యూనిట్లు ఏర్పాటు చేసుకునే పారిశ్రామిక సముదాయమని వివరించారు. బలభద్రపురంలో కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

అయితే అప్పటి వైఎస్సార్సీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ కోర్టుల్లో అడ్డంకులు సృష్టించారని విమర్శించారు. రాష్ట్ర సగటు రూ.2.8 లక్షలు ఉండగా, అనపర్తి నియోజకవర్గంలో అది రూ.3.5 లక్షలకు చేరిందని వెల్లడించారు. 2030 నాటికి ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త ఉండాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. రూ.100 కోట్ల భారీ పరిశ్రమలు మాత్రమే కాకుండా, రూ.1 కోటి నుంచి రూ.10 కోట్ల మధ్య చిన్న, మధ్య తరహా కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహించటం ద్వారా సంపద సృష్టించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

గుజరాత్ రాష్ట్రం పారిశ్రామికీకరణ ద్వారా దేశంలో ఆదర్శ రాష్ట్రంగా ఎదిగిందని, అదే విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని ముఖ్యమంత్రి, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బలభద్రపురంలో మొత్తం 55 ఎకరాల్లో 32 ఎకరాలు హౌసింగ్ కాలనీలకు కేటాయించగా, మిగిలిన భూములను కూడా భవిష్యత్తులో పరిశ్రమల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. కాలుష్య రహిత పరిశ్రమలకే తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, గతంలో గ్రాసిమ్ పరిశ్రమ విషయంలో వైఎస్సార్పీ నాయకులు తీసుకున్న వైఖరిని విమర్శించారు. రాజకీయ విమర్శల కంటే ప్రజల అభివృద్ధే తమ లక్ష్యమని అన్నారు. అనపర్తి ప్రాంత యువత పారిశ్రామిక రంగంలో ముందుకు రావాలని, చిన్న యూనిట్లు స్థాపించి భవిష్యత్తులో పెద్ద పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనపర్తిని రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆర్థిక నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ..పవన్ వస్తే ఏంటటా?!

- **అసలు ఆంక్షలు దేనికీ??**
- **అధికార యంత్రాంగం అతి కాకపోతే..**
- **ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా ఫైర్**

**రాజమహేంద్రవరం బ్యూరో (మనసులో మాట), మే 25:**



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన పేరుతో నగరంలో అధికార యంత్రాంగం 'అతి'గా ప్రవర్తించడం పై రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రి వస్తే ఏంటటా..ఆయన ప్రజల ప్రతినిధి.. అటువంటి నేత వచ్చేటప్పుడు అందరూ హర్షించేలా ఉండాలి కానీ..సవాలక్ష ఆంక్షలు పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా స్థానిక ఆర్యాపురం వీధులపై ఆక్షలు విధించటం పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని మేడా ఆవేదన వ్యక్తం చేశారు.

ఉప ముఖ్యమంత్రి పర్యటనకే ఇంత హైరానా పడితే 'గోదావరి పుష్కరాలు 2027' ఏమి నిర్వహించగలరని ప్రశ్నించారు. ఆర్యాపురంలోగల రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం గల వీధిలో ఎమర్జెన్సీ ఆసుపత్రులు, విద్యా సంస్థలు, దేవాలయాలు, కళ్యాణ మండపం ఉన్నాయని.. గమనించకుండా పవన్ కళ్యాణ్ పర్యటన అక్కడే ఖరారు చేయటం అనాలోచితం కాదా అని జిల్లా యంత్రాంగాన్ని మేడా ప్రశ్నించారు. ఆర్యాపురంలో గత 10 రోజులుగా పారిశుధ్యం లేదని, ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఈ రోజు శుభ్రపరిచారన్నారు. రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ పని తీరుపై అనేక విమర్శలు వస్తున్నాయన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అంత ప్రాముఖ్యత గల ఆర్యాపురం రోడ్డులో నిత్యం అంబులెన్స్ లు తిరుగుతాయని, నివాసితుల భవంతుల వాహనాలు ఉంటాయి.. వాటికి ప్రత్యామ్నయంగా సుబ్రహ్మణ్యం మైదానంలో వాహనాలు నిలుపుకోమని సూచించకుండా ఈ వీధిలో ఏ ఒక్క వాహనం నిలుపరాదని నియంత వలే ఆంక్షలు విధించటం సామాజిక ద్రోహమని మేడా శ్రీనివాస్ మండిపడ్డారు. ఇంతటి మండుటెండలో ఏ మాత్రం ఉపయోగం లేని పవన్ కళ్యాణ్ పర్యాటనకు పోలీసు తీవ్రమైన ఎండ పోటుకు గురయ్యారని, కనీసం పోలీసు కానిస్టేబుల్ నుండి ఎస్ఐ వరకు వారికి సరైన సౌకర్యాలు చూసేవాళ్ళు లేకపోయారన్నారు. మంచి నీళ్లు సైతం వారికి అందించే వారు లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ పర్యటన పూర్తిగా వ్యర్థమని, ఈ మాత్రం సమీక్షా సమావేశం వీసీలో కూడా నిర్వహించ వచ్చునని ప్రభుత్వ అధికారులే చర్చించుకోవటం గమనార్హం అన్నారు. ప్రభుత్వం సమర్థులైన అధికారులకు రాజమండ్రి పుష్కర బాధ్యతలు అప్పగించే విధంగా ఆలోచనలు చేయాలని, ఇలాంటి అనాలోచిత చర్యలు అమలు చేస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని మేడా శ్రీనివాస్ హెచ్చరించారు.

# పిజిఆర్ఎస్కు 41 అర్జీలు

- **పీడీ శివరామ్ ప్రసాద్**
- **సమస్యల త్వరితగతిన పరిష్కారానికి అధికారులకు ఆదేశం**

**పిఠాపురం,( మనసులో మాట) మే 25:**



పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో పాడా పీడీ డాక్టర్ ఎన్.వి. శివరామ్ ప్రసాద్ పాల్గొని, పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజల నుండి వివిధ సమస్యలపై 41 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల నుండి అందిన ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వాటి త్వరితగతిన పరిష్కారానికి తగిన కృషి చేయాలని ఆదేశించారు. అర్జీదారులు తాము సమర్పించిన ఫిర్యాదుల నమోదు వాటి ప్రస్తుత స్థితిగతుల గురించిన సమాచారం తెలుసుకోవడానికి ప్రభుత్వం కేటాయించిన 1100 నంబర్‌కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వసంత మాధవి, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యువకుడికి ఆధార్ ఇప్పించే ప్రయత్నంలో తహశీల్దార్



- త్వరలోనే ఆధార్ కార్డు కల్పించడానికి ప్రయత్నాలు

**పిఠాపురం, (మనసులో మాట.) మే 25:**

ఆధార్ కార్డు లేకపోవడంతో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పట్టణంలోని మిరపకాయల వీధికి చెందిన యువకుడు వేమగిరి సతీష్‌కు వైద్యం అందడం లేదనే విషయంపై పిఠాపురం తహశీల్దార్ పీవీ గోపాలకృష్ణ స్పందించారు. సోమవారం ఆయన బాధితుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల నుండి పూర్తి వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. యువకుడికి ఆధార్ కార్డు కల్పించేందుకు అవసరమైన ప్రయత్నాలు తక్షణమే ప్రారంభించినట్లు తెలిపారు. సాంకేతిక సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరలోనే ఆధార్ కార్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, తద్వారా ప్రభుత్వ సదుపాయాలు అందేలా చూస్తామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవడం నైతిక బాధ్యత

- 14 వ సర్కిల్ లో ఆపరేషన్ క్లిన్ స్వీప్

**కాకినాడ (మనసులో మాట) మే 25**

ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ రూరల్ 14వ సర్కిల్‌లో కరణం గారి జంక్షన్ నుండి మధురా నగర్ బ్యాంక్ సెంటర్ రోడ్డు మార్గం వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాకినాడ పట్టణ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్, కాకినాడ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా పాల్గొని పారిశుధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛత పనుల్లో చురుకుగా పాల్గొన్నారు. ఒక రాష్ట్రం ఒక పరిశుభ్రత లక్ష్యం అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాబా ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తమ నైతిక బాధ్యతగా భావించాలని పిలుపు నిచ్చారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్వచ్ఛమైన వాతావరణ నిర్మాణానికి ప్రతి కుటుంబం సహకరించాలని వారు సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరమవు తాయని బాబా తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రజలు సహకరించి పరిశుభ్రమైన కాకినాడ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, ఎం హెచ్ ఓ పృథ్వీ శరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గారావు, పలివెల త్రిమూర్తులు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, కోనాల కృష్ణ, ఈశ్వర్, ఇంటి రాజేష్, మధు, పద్మకల్యాణి, రామారావు, రాజు, సెక్రటరీలు, సిబ్బంది, పెంకే సత్యనారాయణ, ములస నాగేశ్వరరావు

# ఒత్తిడి లేని జీవితానికి ఇదే మంత్రదండం

- **డా. బ్రహ్మానందరెడ్డి**

**కాకినాడ (మనసులో మాట) మే 25**

ఆధునిక జీవన విధానంలో పెరుగుతున్న మానసిక ఒత్తిడులు, ఆందోళనలు, జీవనశైలి సమస్యల మధ్య ప్రజలకు శాస్త్రీయ దృక్పథంతో కూడిన పరిష్కారాలను అందించాలనే లక్ష్యంతో జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన ఒత్తిడి లేకుండా జీవించడం ఎలా అనే ఒకరోజు ప్రత్యేక వర్క్‌షాప్ విశేష స్పందన పొందింది. సమాజంలో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందిస్తూ ప్రజల జీవిత నాణ్యతను మెరుగుపరచడంలో జనవిజ్ఞాన వేదిక పోషిస్తున్న పాత్ర మరోసారి ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది. ప్రజల్లో మూఢ నమ్మకాలను తొలగించి, విజ్ఞాన శాస్త్ర ఆధారిత జీవన విధానాలను ప్రోత్సహించడం జనవిజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యం. ఆరోగ్యం, విద్య, పర్యావరణం, మానసిక వికాసం వంటి అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తోంది. ప్రస్తుతం యువత నుంచి వృద్ధుల వరకు అందరినీ వేధిస్తున్న మానసిక ఒత్తిడి సమస్యపై ప్రత్యేకంగా వర్క్‌షాప్ నిర్వహించడం సంస్థ సామాజిక బాధ్యతను చాటిందని




పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా వ్యవహరించిన డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఒత్తిడికి గల కారణాలు, దాని ప్రభావాలు, దానిని అధిగమించే శాస్త్రీయ పద్ధతులను సులభంగా వివరించారు. వైద్య నిపుణుడిగా మాత్రమే కాకుండా ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఆయన, క్లిష్టమైన అంశాలను సైతం అందరికీ అర్థమయ్యేలా వివరించే ప్రత్యేకత కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆయన సూచించిన మానసిక ప్రశాంతత, సమయపాలన, సానుకూల ఆలోచన, వ్యాయామం, ధ్యానం వంటి అంశాలు పాల్గొన్న వారిలో విశేష ఆసక్తిని రేకెత్తించాయి. సభకు అధ్యక్షత వహించిన ఐ.ఎం. ఏ కాకినాడ విభాగం అధ్యక్షులు, సత్య స్కాన్ అధినేత డాక్టర్ కాద వెంకటరమణ మాట్లాడుతూ మానసిక ఒత్తిడి అనేక శారీరక రుగ్మతలకు కారణమవుతుందని, ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడి కలిగించే అంశాలపై అవగాహన కలిగివుండి తగినవిధంగా తమ జీవన విధానాన్ని తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఒక రోజు వర్క్‌షాప్ అయినప్పటికీ, జీవితాంతం ఉపయోగపడే మానసిక ఆరోగ్య సూత్రాలను అందించడంలో ఈ కార్యక్రమం విజయవంతమైందని పాల్గొన్నవారు పేర్కొన్నారు. కుటుంబ, ఉద్యోగ, విద్యా రంగాల్లో ఎదురయ్యే ఒత్తిడులను సమర్థంగా ఎదుర్కొనే మార్గాలను తెలుసుకునే అవకాశంగా ఈ సదస్సు నిలిచిందన్నారు.

కార్యక్రమం విజయవంతం కావడం పై జనవిజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డా. కృష్ణాజీ, జాతీయ ఉపాధ్యక్షుడు గయాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, రాష్ట్ర సలహా మండలి సభ్యుడు సుబ్బరాజు, రాష్ట్ర నాయకులు సుజాత, పాణిగ్రాహి, యోహాన్ బాబు, గండ్రేటి శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమ నిర్వహణలో జిల్లా అధ్యక్షుడు కొమ్మన తాతారావు, ప్రధాన కార్యదర్శి పోతు రామకృష్ణ, కిరణ్మయి విశేషంగా శ్రమించగా, కార్యక్రమ రూపకర్త సుబ్రహ్మణ్యం (ఏలేశ్వరం) చేసిన సేవలు ప్రశంసలు అందుకున్నాయి.

అలాగే కార్యక్రమానికి వేదికను అందించిన ఐ.ఎం.ఏ కాకినాడ చాప్టర్, అధ్యక్షుడు డా. కాద వెంకటరమణ, అల్లూరి సురేంద్రతో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో పెరుగుతున్న మానసిక ఒత్తిడుల నేపథ్యంలో ఇటువంటి శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలు మరింత అవసరమని, ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన సమాజ నిర్మాణానికి ఇవి దోహదపడ తాయని పలువురు అభిప్రాయపడ్డారు

# పిఠాపురం మున్సిపల్ అక్రమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం




- నలుగురు అధికారులకు నోటీసులు
- చేయని పనులకు బిల్లుల చెల్లింపులపై విజిలెన్స్ నివేదికతో ప్రభుత్వం విచారణకు ఆదేశం
- వివరణకు 15 రోజుల గడువు

**పిఠాపురం, (మనసులో మాట) మే 25:**

పిఠాపురం పురపాలక సంఘ పరిధిలో జరిగిన పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలు, పలు పనులు చేయకుండానే అడ్డగోలుగా బిల్లులు చెల్లించిన వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్పించిన నివేదిక ఆధారంగా అక్రమాలకు బాధ్యులైన నలుగురు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులపై పూర్తిస్థాయి విచారణకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వ్యవహారంలో సదరు అధికారులపై తదుపరి చర్యలు తీసుకునే ముందు 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ పురపాలక పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ సోమవారం రాత్రి నాలుగు వేర్వేరు జీవోలను జారీ చేసింది.రూ.

**773.44 లక్షల నిధుల్లో అవకతవకలు**

పట్టణ పరిధిలో 201920 ఆర్థిక సంవత్సరంలో 14వ ఆర్థిక సంఘం ద్వారా 55 పనుల నిర్వహణకు రూ. 773.44 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో 36 పనులకు సాంకేతిక ఆమోదం లభించగా, 30 పనులకు ఒప్పందాలు జరిగాయి. వీటిలో రూ. 301.93 లక్షల విలువైన రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్‌లైన్ పనులతో కూడిన 28 పనులను ప్రారంభించి పూర్తి చేశారు. అయితే, క్షేత్రస్థాయిలో పలు పనులు అసలు చేయకుండానే కాంట్రాక్టర్లతో కుమ్మక్కై బిల్లులు చెల్లించేశారని, చేసిన పనుల్లోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకంగా పూర్తి చేశారని అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి.

**రంగంలోకి విజిలెన్స్ అధికారులు**

ఈ అక్రమాలపై అందిన ఫిర్యాదుల మేరకు విజిలెన్స్ అధికారులు పిఠాపురం పట్టణ పరిధిలో పలు పనులను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. పనులు చేయకుండానే బిల్లులు చెల్లించినట్లు, నాణ్యతా లోపాలు ఉన్నట్లు విచారణలో నిరూపితం కావడంతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. దీని ఆధారంగా పిఠాపురం పురపాలక సంఘంలో గతంలో ఏఈలుగా పనిచేసిన పి. వంశీ అభిషేక్ (ప్రస్తుతం నూజివీడు ఏఈఈ), కె. రత్నవల్లి (కాకినాడ కార్పొరేషన్ ఏఈఈ) మరియు డీఈఈలుగా పనిచేసిన ఎస్. భవానీ శంకర్ (ప్రస్తుతం సెలవులో ఉన్నారు), ఎంటీ హుస్సేన్ (ప్రస్తుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారి)లపై విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నలుగురు అధికారులపై వచ్చిన అభియోగాలకు 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ తదుపరి చర్యల బాధ్యతను పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగానికి అప్పగించింది